ANDHRA JYOTI, VIJAYAWADA Regd: No. HV 37

ఉదయం ★★★ Telephones: 74212, 74343

ఆంధ్రజ్యోతి

ఎడిటర్ : నార్ల వెంకటేశ్వరరావు

ఆంధ్రజ్యోతి
సచిత్ర వారపత్రిక
★
మీ కుటుంబానికి ఉత్తమ కాలక్షేపసాధనం
వారం వారం తప్పక చదవండి.

వెల : 60 పైసలు

సంపుటి 15
సంచిక 220

విజయవాడ, ఫిబ్రవరి 12, 1975 బుధవారం

4 పేజీలు
25 పైసలు

124835



రైతు మహాశయులకు శ్రీరామ నవమి సందర్భమున గుంటూరులో ఉ. 20-4-75 ఆది వారంనుంచిమూడుదినాలు అయిదోపర్యాయం ఆంధ్రప్రదేశ్ ఎడ్ల పందెములు మరియు పశు ప్రదర్శనం.

ప్రారంభకులు : శ్రీ కె. చంద్రయ్య గారు I.A.S. జిల్లా కలెక్టరు. ప్రెసిడెంట్ : శ్రీ చేబ్రోలుహనుమయ్యగారు ఆంధ్రప్రదేశ్ రైతుసంఘ అధ్యక్షులు. వైస్ ప్రెసిడెంట్ కె. వెంకటేశ్వరరెడ్డి గారు కౌన్సిలర్. ఆర్గనైజర్ : జి. కొండలరావుగారు కౌన్సిలర్. జెండా ప్రతిష్ఠ శ్రీ కాసు వెంగళరెడ్డిగారు జిల్లా పరిషత్ చైర్మన్ : ఆంధ్రప్రదేశ్ ఎడ్ల పందెముల సెక్రటరీ : శ్రీ కోటా విరయ్యనాయుడుగారు.

రాష్ట్రంలో ప్రత్తి నిల్వల తరలింపుకు కేంద్రం చేపట్టే చర్యలు : తెలుపవలసిందిగా కోరినట్లు అసెంబ్లీలో మంత్రి శ్రీ మహేంద్రనాథ్ వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 11— రాష్ట్రంలో అమ్ముడుపోకుండా పడివున్న ప్రత్తి నిల్వలను తరలించడంలో కేంద్రం తీసుకొన్న చర్యలను తెలుపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కోరినట్టు మార్కెటింగ్ శాఖ మంత్రి శ్రీ పి. మహేంద్రనాథ్ నేడు అసెంబ్లీలో తెలియజేశారు.

శ్రీ ఎన్. వెంకటరత్నం ప్రవేశపెట్టిన తీర్మానంపై మంత్రి ప్రకటనచేస్తూ, ప్రత్తి నిల్వల తరలింపుగురించి ప్రత్తి రైతులు పడుతున్న ఆతృతను ఇప్పటికే కేంద్రానికి తెలిపామన్నారు.

ప్రత్తి ధరలో మందకొడితనం దేశవ్యాప్తంగా వుందని, ప్రధానంగా ప్రత్తి దిగుమతి చేసుకునే రాష్ట్రాలైన తమిళనాడు, గుజరాత్‌లలో విద్యుచ్ఛక్తి కొరత, పరపతి ఆంక్షలు కూడా కారణాలని ఆయన అన్నారు.

ధరలు పడిపోగలవన్న సంశయంతో రాష్ట్ర ప్రభుత్వం గత నవంబరులో కాటన్ కార్పొరేషన్, రాష్ట్ర సహకార మార్కెటింగ్ సమాఖ్యల సమావేశం ఏర్పాటు చేసిందని శ్రీ మహేంద్రనాథ్ చెప్పారు.

ధరలను నిలకడగా వుంచే నిమిత్తం ప్రత్తి మార్కెట్‌లో కాటన్ కార్పొరేషన్ ప్రవేశించాలని ప్రభుత్వం కోరిందని కూడా ఆయన వెల్లడించారు.

ఆ సమావేశంలో గుంటూరులో మార్కెటుకు క్రమబద్ధం చేయాలని, కాటన్ కార్పొరేషన్ కొన్ని ముఖ్యమైనచోట్ల కొనుగోళ్ళు చేయాలని అంగీకరించడం జరిగిందని కూడా శ్రీ మహేంద్రనాథ్ చెప్పారు. అయితే, ఇంతవరకు కార్పొరేషన్ మార్కెట్‌కు రాలేదన్నారు. దీనికి కారణం కార్పొరేషన్ ఇంకా ప్రత్తి కొనుగోలు కార్యక్రమాన్ని కర్నాటకలో పడమే నన్నారు.

గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ గత నెల ఆఖరులో ప్రత్తి మార్కెట్ యార్డ్ ప్రారంభించింది. వేలంవేసే ప్లాట్ ఫారం, నిల్వల గిడ్డంగి, ప్రకృతి వైపరీత్యాల నుంచి యార్డ్ భీమా, రైతులకు విశ్రాంతి మందిరం, యార్డ్‌లో రోడ్లవంటి ప్రాథమిక సౌకర్యాలు కలుగజేసిందన్నారు.

అయితే కొందరు బ్రోకర్లు రైతుల ముసుగులో మార్కెట్ యార్డ్‌లో ప్రత్తి అమ్మకాలకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించారని అయన చెప్పారు. బ్రోకరేజి ద్వారా కాసు పొందే ఆదాయం పోతుందన్న దుగ్ధతో వారు పైచర్యలు చేపట్టారన్నారు.

ఈ బ్రోకర్లు యార్డుకు ప్రత్తి రాకుండా చేస్తున్నారని, రైతులను, వర్తకులను బెదిరిస్తున్నారని, పరిణామం కొనగోళ్ళు జరగడం లేదన్నారు. దీనివల్ల ప్రత్తి నిల్వలు మరింత పేరుకుపోయాయని అయన చెప్పారు.

పొడుగు పింజ ప్రత్తి ధర 500 రూపాయల నుంచి 300 రూపాయలకు పడిపోయిందని మంత్రి అంగీకరించారు.

ప్రత్తి ధరలు పడిపోవడానికి, మార్కెట్ యార్డుకు సంబంధంలేదని, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ కూడా ఒక కమిషన్ వర్తకుడేనని శ్రీ ఎన్. వెంకటరత్నం పేర్కొన్నారు.



షేక్ అబ్దుల్లా ఈ నెల 24వ తేదీన కాశ్మీర్ ముఖ్యమంత్రి పదవిని స్వీకరించనున్నారు — వార్త

లోకం తీరు

"ఒక్కసారే కొంటే, నిషేధించిన 18 పుస్తకాల నెట్టు ఎంత అవుతుందండి?"

ఏప్రిల్ 12వ తేదీన పోర్చుగల్ ఎన్నికలు

లిస్బన్, ఫిబ్రవరి 11— పోర్చుగల్‌లో ఏప్రిల్ పన్నెండవ తేదీన జనరల్ ఎన్నికలు జరపడానికి నిశ్చయించినట్టు నిన్న ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్కో డా కాస్టాగామ్స్ ప్రకటించారు. దాదాపు 50 సంవత్సరాలలో స్వేచ్ఛగా ఎన్నికలుజరగడం ఇదే ప్రథమం.

నిన్న రాత్రి జాతినుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో పోర్చుగల్ ప్రెసిడెంట్ ఎన్నికల తేదీని ప్రకటించారు.

ఈ ఎన్నికలలో నేషనల్ అసెంబ్లీకి 270 మంది సభ్యులను ఎన్నుకోవలసి వుంటుంది. ఈ అసెంబ్లీ తర్వాత కొత్త రాజ్యాంగాన్ని రూపొందిస్తుంది. అటు పిమ్మట ఈ ఏడాదిలోనే జాతీయ శాసన సభకు ఎన్నికలు జరగవలసి వుంటుంది.

కొత్తగూడెంలో రెండు కొత్త జనరేటర్లకు అవరోధం

అసెంబ్లీలో మంత్రి శ్రీ రాజారాం వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 11— కొత్తగూడెంలో 20 రోజులక్రితం ప్రారంభించిన రెండు 110 మెగావాట్ల జనరేటర్లు గత ఎనిమిది రోజులుగా పని చేయడం లేదని, వద్దతిలో లోపంవల్ల అవి చెడిపోయినట్టు నేడు శాసనసభలో విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం తెలియజేశారు.

శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంపై అయన ప్రకటనచేస్తూ, రెండు యూనిట్లలో ఒకటి రెండు రోజుల రోపు తిరిగి పని ప్రారంభించగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో హైడ్రో విద్యుత్ సరఫరా తగ్గిపోయిందనీ, ఇతర రాష్ట్రాలకు ఒక్క మెగావాట్ కూడా సప్లయి చేయలేకపోయినట్టు అయన చెప్పారు.

తమిళనాడులో రెండు పైప్లు, ట్యూబుల ఫ్యాక్టరీలకు విద్యుత్ సరఫరా చేస్తున్నట్టు మంత్రి తెలిపారు.

రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి పరిస్థితి ఇంకా క్లిష్టంగానే వుందని, వినియోగదారులు కూడా ఈ విషయంలో సహకరించాలని అయన చెప్పారు

పలిమెల, మాచ్‌ఖండ్, ఎగువ సీలేరులలో హైడల్ ప్రాజెక్టులు 150 మెగావాట్ల విద్యుత్ మాత్రమే సరఫరా చేస్తున్నాయన్నారు.

అన్ని థర్మల్ కేంద్రాలు పూర్తిస్థాయిలో పనిచేసే విధంగా విద్యుచ్ఛక్తి బోర్డు కృషి చేస్తున్నదని అయన పేర్కొన్నారు.

"రిపార్టింగ్ పద్ధతికి" అంగీకరించవలసిందిగా ఆయన రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ పద్ధతి ప్రకారం, కొన్ని నిర్ణీత సమయాలలోనే వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తిని సరఫరాచేస్తారు. దీనివల్ల రైతులు విద్యుచ్ఛక్తి అవసరాలలో కోత వుండదని మంత్రి వెల్లడించారు.

విశాఖపట్నం సూపర్‌బజార్‌కు పది లక్షలకుపైగా నష్టం

అసెంబ్లీలో మంత్రి వివరణ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11— విశాఖపట్నం సూపర్‌బజార్‌కు డైరెక్టర్ బోర్డు నిర్వహణలో వుండగా 1967-68 నుంచి 1970-71 కాలంలో 10 79 919 రూపాయల నష్టం వచ్చింది.

సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు నేడు శాసనసభలో శ్రీ పి. సన్యాసిరావు ప్రశ్నకు సమాధానంగా ఈ విషయం చెప్పారు.

ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు గైకొంటున్నామని, కొన్నిటి విచారణ దుర్వినియోగం చేసిన వారికి క్రిమినల్ కేసు కూడా దాఖలు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు

అనుబంధ ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఆ తర్వాత డైరెక్టర్ల బోర్డును రద్దుచేసి స్పెషల్ ఆఫీసరును నియమించినట్టు అయన చెప్పారు.

అన్ని సూపర్ బజార్‌లు ఇప్పుడు లాభాల మీద నడుస్తున్నాయని మంత్రి చెప్పారు.

సూపర్ బజార్ల అధ్యక్షులుగా పదవీ విరమణ చేసిన పోలీసు అధికారులను ఎందుకు నియమిస్తున్నారని శ్రీమతి జె. ఈశ్వరీబాయి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకొని, వారు సహకారదారులుగా లేదా గౌరవ హోదాలో మాత్రం ఎన్నికచేస్తున్నారని తెలియజేశారు.

ఏప్రిల్ 12వ తేదీన పోర్చుగల్ ఎన్నికలు

లిస్బన్, ఫిబ్రవరి 11— పోర్చుగల్‌లో ఏప్రిల్ పన్నెండవ తేదీన జనరల్ ఎన్నికలు జరపడానికి నిశ్చయించినట్టు నిన్న ప్రెసిడెంట్ ఫ్రాన్సిస్కో డా కాస్టాగామ్స్ ప్రకటించారు. దాదాపు 50 సంవత్సరాలలో స్వేచ్ఛగా ఎన్నికలుజరగడం ఇదే ప్రథమం.

నిన్న రాత్రి జాతినుద్దేశించి చేసిన రేడియో ప్రసంగంలో పోర్చుగల్ ప్రెసిడెంట్ ఎన్నికల తేదీని ప్రకటించారు.

ఈ ఎన్నికలలో నేషనల్ అసెంబ్లీకి 270 మంది సభ్యులను ఎన్నుకోవలసి వుంటుంది. ఈ అసెంబ్లీ తర్వాత కొత్త రాజ్యాంగాన్ని రూపొందిస్తుంది. అటు పిమ్మట ఈ ఏడాదిలోనే జాతీయ శాసన సభకు ఎన్నికలు జరగవలసి వుంటుంది.

సి. పి. ఐ. పై మార్క్సిస్టునాయకుని తీవ్ర విమర్శ

పాట్నా, ఫిబ్రవరి 11— సి పి ఐ. అతివాదం, అభ్యుదయతత్వం గురించి ఎంతగా వల్లిస్తున్నా అది కాంగ్రెసుకు తొట్రగా వున్నదితప్ప మరేమీకాదని సి.ఐ.టి.యు. ప్రధాన కార్యదర్శి శ్రీ పి. శ్రీరామమూర్తి నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

అయన ఒక బహిరంగసభలో ప్రసంగిస్తూ, కాంగ్రెసు ప్రతివ్యతిరేక విధానాన్నేటిని గ్రుడ్డిగా బలపరచడంద్వారా ఈ విషయాన్ని సి. పి ఐ. నిస్సందేహంగా నిరూపించిందని చెప్పారు.

జనవాది సంఘర్ష సమితి కన్వీనర్ శ్రీ ఎస్. ఎస్. శ్రీవాస్తవ సభకు అధ్యక్షత వహించారు.

శ్రీ గోపాలన్ వివరణ

కోజికోడ్, ఫిబ్రవరి 11— ప్రజలు ఎదుర్కొంటున్న కొన్ని ప్రత్యేక సమస్యలను వెలుగులోకి తీసికొనివస్తున్నంతకాలం జె పి. ఉద్యమంలో సహకరించడానికి మార్క్సిస్టు పార్టీ సంసిద్ధం కాగలదని నిన్న పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎ.కె. గోపాలన్ స్పష్టంచేశారు.

అది ప్రస్తుత ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాగుతున్న ప్రజోద్యమమని ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి ఈఉద్యమాన్ని తమపార్టీ వినియోగించుకొనగలదని, అయితే శ్రీ నారాయణీ ప్రచారం చేసిన పార్టీరహిత ప్రజాస్వామ్యాన్ని తాము బలపరచబోమని, ప్రస్తుతం ఈ ఉద్యమానికి చేయూతనిస్తున్న జనసంఘం వంటి కొన్ని పార్టీలతో కలిసి ఒక కమిటీగా వ్యవహరించడానికి తాము అంగీకరించబోమని శ్రీ గోపాలన్ వివరించారు.

గవర్నర్ శ్రీ ఓబులరెడ్డి కర్నూలు రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 11—ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గవర్నర్ శ్రీ ఎన్. ఓబులరెడ్డి నేడిక్కడకు వచ్చారు. జిల్లా కలెక్టర్ శ్రీ కె. కోపలరామ్, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎం. లక్ష్మీకాంతరెడ్డి, రాయలసీమ అభివృద్ధి బోర్డు చైర్మన్ శ్రీ కె.వి. నరసన్న, డి.ఐ.జి. శ్రీ పి.వి. పవిత్రన్, పోలీసు సూపరింటెండెంటు శ్రీ వి. శ్రీనివాసరావు, లెజిస్లేటర్లు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి, శ్రీ కె. ఇ. మాదన్న, సమితి అధ్యక్షులు శ్రీ రఘురామిరెడ్డి, శ్రీ వేణుగోపాలరెడ్డి, నాగలక్ష్మీరెడ్డి, జిల్లా సెషన్స్‌జడ్జి శ్రీ నారాయణస్వామి, పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ ఎం. జి. రామమూర్తి, జిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షుడు శ్రీ రహిమాన్‌ఖాన్, శ్రీయుతులు రామలింగయ్య, టి. శేషన్న ప్రభృతులు గవర్నర్‌కు స్వాగతం చెప్పారు.

జిల్లా కలెక్టర్ అధికారులను, అనధికారులను శ్రీ ఓబులరెడ్డికి పరిచయం చేశారు.

జిల్లాలో వాతావరణ పరిస్థితులను గురించి గవర్నర్ అడిగి, పరిస్థితి బాగా వుందని తెలుసుకొని హర్షం వెలిబుచ్చారు.

ఇజ్రాయెల్ నాయకులతో కిసింజర్ చర్చలు

జెరూసలెం, ఫిబ్రవరి 11— అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింజర్ ఈజిప్టులో మరొక పాక్షికపు ఒప్పందాన్ని కుదుర్చుకునే విషయమై ఇజ్రాయెల్ నాయకులతో చర్చలు ప్రారంభించారు.

తన శాంతి ప్రయత్నాలు సాఫీగా కొనసాగగలవని డాక్టర్ కిసింజర్ ఆశిస్తున్నారు.

శ్రీ ధర్మతేజ అభిమాన మండలి సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 11— డాక్టర్ ధర్మతేజ అభిమాన మండలి సమావేశం రేపు ఉదయం 10-30 గంటలకు ప్రెస్ క్లబ్‌లో వాన్మేటు సభ్యులు శ్రీ ఎన్.వి. గిరి అధ్యక్షతన జరుగుతుంది.

ప్రతిపక్ష నాయకులపై భుట్టో ప్రభుత్వం దాడి

అరెస్టులను చట్టబద్ధంచేస్తూ బిల్లు ఆమోదం : పెషావర్‌లో పెద్దఎత్తున దౌర్జన్యకాండ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లో నిషిద్ధమైన నేషనల్ అవామీ పార్టీకి చెందిన లెజిస్లేటర్లను అరెస్టు చేయడాన్ని చట్టబద్ధం చేస్తూ పార్లమెంట్ కొత్త బిల్లును ఆమోదించింది.

అరెస్టు చేయడంనుంచి జాతీయ, రాష్ట్ర శాసనసభల సభ్యులను మినహాయించే హక్కును తొలగించే బిల్లును నిన్న రాత్రి శ్రీ భుట్టో నాయకత్వానగల పాలకపక్షమైన పీపుల్స్‌పార్టీ అదరబాదరా పార్లమెంటు చేత ఆమోదింపచేసింది.

ఈ కొత్త శాసనం ప్రకారం ఏ లెజిస్లేటర్‌నైనా సమావేశం జరుగుతున్నప్పుడు గాని, సమావేశానికి 14 రోజులు ముందు లేదా తర్వాతగాని ఏ డిటెన్షన్ చట్టంకింద నైనా అరెస్టు చేయడానికి ప్రభుత్వానికి అధికారం లభించింది.

ఈ విషయాన్ని నేటి ఉదయంపాకిస్తాన్ రేడియో వెల్లడించింది

శ్రీ భుట్టో ప్రకటన

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11— ప్రధాని శ్రీ జుల్ఫీ.ఎ. భుట్టో నిన్న ఇక్కడ మాట్లాడుతూ, పాకిస్తాన్ సమగ్రతను పరిరక్షించడంలో తన కర్తవ్యాన్ని ప్రభుత్వం నెరవేర్చగలదని ఉద్ఘాటించారు.

ప్రతిపక్షమైన నేషనల్ అవామీపార్టీని నిషేధించిన తర్వాత కొన్ని గంటలలోనే నేషనల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో ఇట్టి హామీ నిచ్చారు.

జాతి విద్రోహశక్తులు వేర్పాటుకోసం చేసే ప్రయత్నాలను రాజకీయాలలో హింసాయుత ధోరణులను నిర్మూలించడానికి ప్రభుత్వం కృషి చేయగలదని శ్రీ భుట్టో ప్రకటించారు.

ఎన్.ఎ.పి. పార్టీ ఆఫీసులకు సీళ్ళు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లోని మొత్తం ఉత్తర సరిహద్దు రాష్ట్రంలో బెలూచిస్తాన్‌లో నిషిద్ధమైన నేషనల్ అవామీ పార్టీకి చెందిన అన్ని ఆఫీసులకు నిన్న సీళ్ళు వేసినట్టు నేటి ఉదయం పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఈ పార్టీకి చెందిన అన్ని రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నట్లు కూడా రేడియో తెలియజేసింది.

కాగా, మొత్తం పాకిస్తాన్‌లో ఎన్. ఎ పి. నాయకులపై దాడి ఇంకా కొనసాగుతున్నది. సింధులో ఇప్పటికి ఈ పార్టీకి చెందిన 70 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్టు తన కరాచీ విలేకరి ద్వారా అందిన వార్తను పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

బెలూచిస్తాన్‌లో కూడా దాదాపు అరడజను అరెస్టులు జరిగినవని, ఇద్దరు అసెంబ్లీ సభ్యులైన శ్రీ అబ్దుల్ కరీమ్, శ్రీ షేర్ అలీఖాన్ నేషన్వాలీల రాక పోక లపై ఆంక్షలు విధించారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

శ్రీ భుట్టో ప్రకటన

ఇస్లామాబాద్, ఫిబ్రవరి 11— ప్రధాని శ్రీ జుల్ఫీ.ఎ. భుట్టో నిన్న ఇక్కడ మాట్లాడుతూ, పాకిస్తాన్ సమగ్రతను పరిరక్షించడంలో తన కర్తవ్యాన్ని ప్రభుత్వం నెరవేర్చగలదని ఉద్ఘాటించారు.

ప్రతిపక్షమైన నేషనల్ అవామీపార్టీని నిషేధించిన తర్వాత కొన్ని గంటలలోనే నేషనల్ అసెంబ్లీలో ప్రసంగిస్తూ శ్రీ భుట్టో ఇట్టి హామీ నిచ్చారు.

జాతి విద్రోహశక్తులు వేర్పాటుకోసం చేసే ప్రయత్నాలను రాజకీయాలలో హింసాయుత ధోరణులను నిర్మూలించడానికి ప్రభుత్వం కృషి చేయగలదని శ్రీ భుట్టో ప్రకటించారు.

ఎన్.ఎ.పి. పార్టీ ఆఫీసులకు సీళ్ళు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లోని మొత్తం ఉత్తర సరిహద్దు రాష్ట్రంలో బెలూచిస్తాన్‌లో నిషిద్ధమైన నేషనల్ అవామీ పార్టీకి చెందిన అన్ని ఆఫీసులకు నిన్న సీళ్ళు వేసినట్టు నేటి ఉదయం పాకిస్తాన్ రేడియో ప్రకటించింది.

ఈ పార్టీకి చెందిన అన్ని రికార్డులను ప్రభుత్వం స్వాధీనం చేసికొన్నట్లు కూడా రేడియో తెలియజేసింది.

కాగా, మొత్తం పాకిస్తాన్‌లో ఎన్. ఎ పి. నాయకులపై దాడి ఇంకా కొనసాగుతున్నది. సింధులో ఇప్పటికి ఈ పార్టీకి చెందిన 70 మంది కార్యకర్తలను అరెస్టు చేసినట్టు తన కరాచీ విలేకరి ద్వారా అందిన వార్తను పాకిస్తాన్ రేడియో వెల్లడించింది.

బెలూచిస్తాన్‌లో కూడా దాదాపు అరడజను అరెస్టులు జరిగినవని, ఇద్దరు అసెంబ్లీ సభ్యులైన శ్రీ అబ్దుల్ కరీమ్, శ్రీ షేర్ అలీఖాన్ నేషన్వాలీల రాక పోకలపై ఆంక్షలు విధించారని పాకిస్తాన్ రేడియో తెలియజేసింది.

బెలూచిస్తాన్ మాజీ ఎన్. ఎ. పి. మంత్రి శ్రీ నజీర్‌కు దొమ్మీ, దౌర్జన్యం నేరాలపై పదకొండు సంవత్సరాలు జెయిల్ శిక్ష విధించారు.

పెషావర్‌లో ప్రదర్శనలు

పెషావర్, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లోని వాయవ్య సరిహద్దు రాష్ట్రం హోంమంత్రి శ్రీ షేర్వానీపై హత్యచేసినందుకు కక్ష తీర్చుకోవాలని కోరుతూ నిన్న ఇక్కడ వేలాది మంది ప్రజలు దౌర్జన్య పద్ధతులలో ప్రదర్శనలు జరిపారు. వారు ఆఫీసులను దుకాణాలను తగులబెట్టారు.

ప్రదర్శకులు నేషనల్ అవామీ పార్టీ కార్యాలయంపై దాడిచేశారు హోంమంత్రి మృతిపట్ల సంతాపం ప్రకటించడానికి ఊరేగింపు లేవనెత్తారు తర్వాత ప్రదర్శనలు దౌర్జన్యకాండ జరిపారు.

రష్యా ఆందోళన

మాస్కో, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లో నేషనల్ పీపుల్స్ పార్టీని నిషేధించిన వార్తను ప్రకటించడంతో నిన్న సోవియెట్ యూనియన్ తన ఆందోళనను వ్యక్తం చేసింది. వాయవ్య సరిహద్దు రాష్ట్రం హోంమంత్రి హత్యానంతరం ఎన్. ఎ పి వార్తి నాయకులను అరెస్టు చేయడంవల్ల కూడా రష్యా తన విచారాన్ని వెలిబుచ్చింది.

శ్రీ షెర్పావో హత్యను సాకుగా తీసికొని, పాకిస్తాన్‌లోని ఇప్పటి ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తున్న అన్ని వర్గాలను సర్వనాశనం చేయడానికి ప్రయత్నించవచ్చునని స్థానికపరిశీలకులు అభిప్రాయపడుతున్నారని ఇస్లామాబాద్‌నుంచి టాస్ విలేకరి పంపిన వార్తను నిన్న సోవియట్ ప్రతికలు ప్రకటించాయి

లండన్ పత్రిక జోస్యం

లండన్, ఫిబ్రవరి 11— పాకిస్తాన్‌లో రాబోవు కొలదిమాసాలలో అంతరంగిక వైషమ్యాలు పెచ్చు పెరగవచ్చునని నేడు లండన్ టైమ్స్ సూచించింది.

బలూచిస్తాన్‌లో, వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో రాజకీయ సామరస్యాన్ని సాధించగలమనే ఆశతో తన ప్రధాన రాజకీయ ప్రత్యర్థులపట్ల సామరస్యపూర్వక వైఖరిని అవలంబించడానికి పాకిస్తాన్ ప్రభుత్వం స్వస్తి చెప్పినట్టు కొత్త పరిణామాలు సూచిస్తున్నవని ఈ పత్రిక పేర్కొన్నది.

ఉక్కుఫ్యాక్టరీ కార్యాలయం విశాఖపట్నం తరలింపు

శాసనమండలిలో శ్రీ బసిరెడ్డి వెల్లడి

హైదరాబాద్, ఫిబ్రవరి 11— విశాఖపట్నం ఉక్కుఫ్యాక్టరీ కార్యాలయాన్ని రెండు మాసాలలో ఢిల్లీను చివిశాఖపట్నానికి తరలిస్తున్నట్టు పరిశ్రమల మంత్రి శ్రీ పి బసిరెడ్డి నేడు శాసనమండలిలో తెలియజేశారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి(జనసంఘం) వేసిన స్వల్పవ్యవధి ప్రశ్నకు సమాధానమిస్తూ, పేరర్పైన ప్రాజెక్టు వివేదిక రూపొందించవలసిందిగా సంబంధితులను త్వరలోనే కోరడం జరుగుతుందని అయన చెప్పారు.

వివేదిక పూర్తికి దాదాపు 20 నెలలు పడుతుందని కూడా అయన చెప్పారు.

ఉక్కుఫ్యాక్టరీ పని ప్రారంభంలో ఎట్టి జాప్యం జరగరాదనే ఆతృతతోనే గోదావరి జలాలను విశాఖపట్నానికి మళ్ళించే పథకంపై సర్వే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం తన సొంత నిధులు వినియోగించి పబ్లిక్ వర్క్స్‌శాఖలో రెండు డివిజన్లను మంజూరు చేసిందని మంత్రి చెప్పారు. 11.80 కోట్ల వ్యయంకాగల ఈ పథకానికి ఇప్పటికే సూత్రప్రాయంగా ఆమోదం లభించిందని, కేంద్రంనుంచి నిధులు అందవలసిన పని ప్రారంభంకాలేదని మంత్రి తెలిపారు.

1300 కోట్ల రూపాయలు వ్యయంకాగల విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ పని విలిచిపోయిందనడాన్ని అయన ఖండించారు.

రాష్ట్రంలో నిర్మించిన చలన చిత్రాలకు త్వరలో సబ్సిడీ

కౌన్సిల్‌లో మంత్రి శ్రీ రంగారెడ్డి వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాదు, ఫిబ్రవరి 11— మన రాష్ట్రంలో 1973 లో నిర్మించిన 14 చిత్రాలకు చెల్లించవలసిన సబ్సిడీమొత్తాన్ని రెండు మూడు రోజులలో విడుదలచేయడం జరుగుతుందని ఆర్థిక, సమాచార శాఖ మంత్రి శ్రీ పి.వెంకట రంగారెడ్డి నేడు శాసనమండలిలో తెలియజేశారు.

హైదరాబాద్‌నగరంలో స్టూడియోల నిర్మాణానికి ముందుకు వచ్చిన శ్రీయుతులు ఎన్. టి రామారావు, ఎల్. వి. ప్రసాద్, డి. వి. ఎస్. రాజులలో ప్రభుత్వం రేపు పరిశ్రమాభివృద్ధికై మరికొన్ని అంశాలపై చర్చలు జరుపుతు దని కూడా అయన తెలిపారు.

ఎన్నోత్తరాల సమయంలో శ్రీ పి పి రాఘవాచారి, శ్రీ పి. రామప్రతిష్ఠం వేసిన ప్రశ్నలకవల్ల ఉన్నప్పటికి అనుబంధ ప్రశ్నలకు మంత్రి సమాధానం చెబుతూ, పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం పెడుతున్న ఖర్చు దుబారా అయిందన్నమాట సభలో రాకుండా చూసుకోవలసిన బాధ్యత కూడా ప్రభుత్వానికి వున్నదని అన్నారు.

చిత్రపరిశ్రమాభివృద్ధి ఆర్థిక సహాయ సంస్థను నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, అందుకు సంబంధించిన బిలియను, నిబంధనలు, మరికొన్ని అంశాలను ఇతర రాష్ట్రాలలో వున్న సంస్థలను పరిశీలించడానికి ఒక ప్రత్యేకాధికారిని నియమించడం జరుగుతుందని శ్రీ రెడ్డి చెప్పారు.

మద్రాసు బంగళూరులలో వున్న స్టూడియోలలో కార్మికులు సమ్మెలుచేస్తున్న దారిలకన్నానగరంలోవున్నఒకేఒక స్టూడియో అనేగా సమ్మె చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందని. అయితే ఇక్కడి స్టూడియోల నిర్వహణ భారం ఎక్కువగా వున్నందున, కార్మికులు ఎక్కువ వసూలు చేస్తున్నామన్నమాట స్టూడియో యజమానులు తెలియచేశారని. 3, 4 స్టూడియోలు అదనంగా వచ్చినపుడు సక్రమమైన పోటీ వుండి, అలాంటి ఇబ్బందులు తొలగిపోగలవని మంత్రి వివరించారు

డి.పి. ధార్‌తో గ్రోమికో చర్చలు

మాస్కో, ఫిబ్రవరి 11— సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రి గ్రోమికో తన ఆఫీసులో నిన్న ఇక్కడ భారత రాయబారిగా నియమితులైన శ్రీ డి. పి ధార్‌తో సమావేశం జరిపారు. వారు దాదాపు 100 నిమిషాలపేపు వివిధాంశాలు గురించి చర్చించారు.

ఆదాయం సర్టిఫికెట్‌లు జారీ చేసే అధికారంపై శాసనసభలో వివాదం

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ఆదాయాన్ని తెలిపే పత్రాలను జారీచేసే అధికారాన్ని లెజిస్లేటర్లనుంచి తొలగించి అధికారులకు అప్పగించే విషయమై సభ్యులలో విన్నాభిప్రాయాలు వ్యక్తమయాయి

శ్రీ జి. భూపతి ప్రశ్నకు సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీభట్టం శ్రీరామమూర్తి యిచ్చిన ఒక సమాధానం అనంతరం ఈ వివాదం తలెత్తింది.

కులాన్ని ధృవీకరించే పత్రాలు యిచ్చే అధికారం లెజిస్లేటర్లకే వుంది. ఆదాయాన్ని తెలిపే పత్రాలు జారీ చేసే అధికారాన్ని మాత్రం తహసిల్దార్లు మున్సిఫు అధికారులకు దత్తం చేసినట్టు మంత్రి తెలిపారు.

ప్రభుత్వం నిర్ణయానికి కాంగ్రెసు సభ్యుడు శ్రీ పీటర్‌పాల్ అభ్యంతరం తెలుపుతూ, ఇందువల్ల లెజిస్లేటర్లకు చిన్నతనంగా వుంటుందని. అందువల్ల ఆ అధికారాన్ని పునరుద్ధరించాలని అభ్యర్థించారు.

బోగస్ సర్టిఫికెట్లు జారీచేస్తే అధికారులపై చర్య తీసుకోవడం సాధ్యపడుతుందని, లెజిస్లేటర్లపై అందుకు వీలు వుండదని మంత్రి బదులు చెప్పారు

దానిపై, మంత్రులు కూడా తప్పుడు సర్టిఫికెట్‌లు యివ్వవచ్చునని, దీనిపై ఏమి చర్య తీసుకొన్నారని శ్రీ పీటర్ పాల్ ప్రశ్నించారు

లెజిస్లేటర్లకు తాము ఎట్టి దురుద్దేశాన్ని ఆపాదించలేవని మంత్రి చెప్పారు

గ్రామంలోని నివసించే వారిని గురించి గ్రామాధికారులకు బాగా తెలిసి వుంటుంది కనుక కుల నిర్ధారణ చేసే పత్రాలు జారీచేసే అధికారాన్ని కూడా వారికే అప్పగించాలని ఒక ఇండిపెండెంట్ సభ్యుడు సూచించారు.

తహసీలాదారు సర్టిఫికెట్

1975 ఫిబ్రవరి 12 బుధవారం	1975 ఫిబ్రవరి 13 గురువారం
శ్రీ ఆనంద నామ సంవత్సర మాఘ శుద్ధ॥ పౌర్ణమి: పు॥ 11.22 శతభిషం: తె॥ 4.45 వర్జ్యం: పు॥ 10.05 నుంచి 11.51 వరకు	శ్రీ ఆనంద నామ సంవత్సర మాఘ శుద్ధ॥ విదియ: సా॥ 1.31 పూర్వాభాద్ర: పూర్తి వ్యర్జ్యం: సా॥ 11.48 నుంచి 1.34 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసో మా జ్యోతిర్గమయ"

భుట్టోకు చిక్కులు

పాకిస్తాన్‌లో నేషనల్ అవామీ పార్టీని రద్దు చేసి, దాని అగ్రనాయకులను అరెస్టుచేసి వంతమాత్రాన ప్రధాని భుట్టో చిక్కులు తొలగిపోగలవని ఆశించడం కష్టం. పైగా అవి మరింత ఎక్కువ కావచ్చు.

ఈ తీవ్ర చర్యలకు తక్షణ కారణం కొద్ది రోజుల క్రిందట వాయవ్య సరిహద్దు రాష్ట్రం మంత్రి ఒకరు బాంబు ప్రేలుడులో మరణించడం. ఆయన పెషావర్ యూనివర్సిటీలో ఒక సభలో ప్రసంగిస్తుండగా ఈ దుర్ఘటన జరిగింది. ఆయన ప్రధాని భుట్టోకు కుడిభుజం వంటివాడట. ఆయన మరణవార్త వినగానే ప్రధాని భుట్టో తన విదేశ పర్యటనను రద్దు చేసుకొని స్వదేశం తిరిగి రావడం, ప్రతిపక్షంపై తీవ్ర చర్యలు గైకొనడం జరిగింది.

పెషావర్ సంఘటన ఖండించదగిందే కాని, అది ప్రస్తుతం పాకిస్తాన్‌లోని రెండు రాష్ట్రాలలో—వాయవ్య సరిహద్దు రాష్ట్రం బలూచిస్తాన్‌లలో—నెలకొన్న అశాంతిలో భాగమే. ఆ రెండు రాష్ట్రాలలోను నేషనల్ అవామి పార్టీదే పైచెయ్యి. అది ఏర్పరచిన ప్రభుత్వాలను భుట్టో రద్దుచేసి, తన పార్టీ ప్రభుత్వాలను ఏర్పాటు చేశాడు. నాటినుంచి ఆ రెండు రాష్ట్రాలలోను అశాంతి ఉధృతమైంది. బలూచిస్తాన్‌లో కొండజాతులవారు గెరిల్లా పోరాటం సాగిస్తున్నారు. వాయవ్య సరిహద్దు రాష్ట్రంలో కూడా తీవ్రమైన రాజకీయోద్యమం నడుస్తున్నది. వీటిని అణచివేయడానికి భుట్టో ప్రభుత్వం సైన్యాన్ని ప్రయోగించింది. అయినా, ఆ ఉద్యమాలు ఉపశమించలేదు.

ఖాన్ అబ్దుల్ వలీఖాన్ నాయకత్వానగల నేషనల్ అవామి పార్టీ దేశాన్ని ముక్కముక్కలుగా చేయగోరుతున్నదని భుట్టో ఆరోపణ. దాన్ని ఇదే ఆరోపణతో ఒకప్పుడు ప్రెసిడెంట్ యాహ్యాఖాన్ నిషేధించాడు. అతని తర్వాత ప్రజాస్వామ్య వ్యవస్థను పునరుద్ధరించగోరుతున్నానని చెప్పి భుట్టో ఆ నిషేధాన్ని తొలగించాడు. కాని, ఏతో కారణంతో తిరిగి నిషేధం విధించడానికే ఆయన ఎదురు చూస్తున్నాడు. ఇప్పుడు పెషావర్ దుర్ఘటన సాకుగా దొరకడంతో ఆయన సంకల్పం నెరవేరింది.

అయితే, తాము పాకిస్తాన్ పునర్విభజనను కోరడంలేదని, రాష్ట్రాలకు హెచ్చు అధికారాలు వుండాలని, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించాలని మాత్రమే తాము కోరుతున్నామని అవామీ పార్టీ నాయకుడు వలీఖాన్ ప్రకటిస్తున్నారు.

బంగ్లాదేశ్ తూర్పు పాకిస్తాన్‌గా వున్న రోజులలో కూడా ఇదే విధంగా జరిగింది. షేక్ ముజిబుర్ రహమాన్ నాయకత్వానగల అవామీలీగ్ తమ రాష్ట్రానికి హెచ్చు అధికారాలను మాత్రమే కోరింది. కాని, దాన్ని వేర్పాటువాదంగా పరిగణించి యాహ్యాఖాన్ అవామీలీగ్‌ను అణచివేయడానికి ప్రయత్నించాడు. దాని ఫలితమే బంగ్లాదేశ్ విమోచన పోరాటం, స్వతంత్ర దేశావతరణ.

ఇప్పుడు పాకిస్తాన్‌లో భుట్టోకు ఇదే విధమైన సమస్య ఎదురౌతున్నది. చరిత్ర పునరావృత్తం కాకపోవచ్చుగాని, ప్రస్తుతపు చర్యవల్ల భుట్టో చిక్కులు తొలగే అవకాశం కనబడడు. ఆయన తరుచుగా ఇండియానుంచి తమకు రాగల ప్రమాదాన్ని గురించి, కాశ్మీర్ వివాదం గురించి ప్రచారం చేయడానికి కారణం తాను ఆంతరంగికంగా ఎదుర్కొంటున్న చిక్కులనుంచి ప్రజల దృష్టిని మళ్ళించగోరడమే. సరిహద్దు రాష్ట్రంలోను, బలూచిస్తాన్‌లోను అశాంతిని ఆఫ్ఘనిస్తాన్, ఇండియాలు ప్రోత్సహిస్తున్నవని కూడా ఆయన పదే పదే ఆరోపిస్తున్నాడు. కాని, ఇది కూడా బంగ్లాదేశ్ విషయంలో పాకిస్తాన్ ఆరోపణలను పోలిన అసత్యప్రచారమే. పాకిస్తాన్‌లో రెండవ పెద్ద పార్టీ అయిన అవామీ పార్టీతో ఏదో విధంగా సమాధానానికి రాకుండా ఆయన శాంతి భద్రతలను పరిరక్షించగలగడం అసాధ్యం.

ఈనాముల రద్దు చట్టానికి ఈ సమావేశంలోనే సవరణ

వివిధ పదవులకు సమర్థులైన వ్యక్తుల నియామకం

దృఢనిర్ణయంతో వున్నట్టు ముఖ్యమంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ఎట్టి పరిస్థితులలోనూ, అభిమానాలు చూపకుండా, తాము అధికారులుగా నియమించబడిన సంస్థలను అభివృద్ధిపరచగలరని, అధికారాన్ని దుర్వినియోగం చేయబోరన్న విశ్వాసం కలిగిన సమర్థులైన వ్యక్తులను వివిధ పదవులకు నియమించాలన్న దృఢనిర్ణయంలో తాము వున్నామని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మొన్నసాయంత్రం చెప్పారు.

శాసనసభ సభాపతి శ్రీ రేపాల దశరథ రామరెడ్డిని అభినందించేందుకు మాజీ వార్ల మెంబరు పత్యుడు శ్రీ పి. బాలిరెడ్డి ఏర్పాటు చేసిన సభకు శ్రీ వెంగళరావు అధ్యక్షత వహిస్తూ ఈ విషయం చెప్పారు.

సమర్థుడు, అసాధారణ ప్రతిభకల ఇంజనీరు అయిన శ్రీ వార్ల భాస్కరరావును విద్యుత్శక్తి సంస్థ అధ్యక్షుడుగా నియమించాము, ఉద్యోగులను రాజకీయాలకు దూరంగా వుంచగలరనే భావంతో శ్రీ పి. జగన్మోహనరెడ్డిని ఉస్మానియా ఉపాధ్యక్షుడుగా నియమించాను అని శ్రీ ముఖ్యమంత్రి వివరించారు.

శ్రీ పి. జగన్మోహనరెడ్డి, శ్రీ ఎస్. కొండలరావు తమ ప్రసంగాలలో శ్రీ దశరథరామరెడ్డి గుణగణాలను ప్రస్తావించారు

ఏ పనికి ఎవరు తగునో వారినే నిర్ణయించడంలో ముఖ్యమంత్రి చూపుతున్న శ్రద్ధను శ్రీ బాలిరెడ్డి ప్రశంసించారు.

తెలుగు జాతి పుట్టుపూర్వోత్తరాలపై సమగ్ర పరిశోధన

శ్రీ ఆపుల సాంబశివరావు సూచన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— తెలుగు జాతి, భాష, పుట్టు పూర్వోత్తరాలపై సమగ్రమైన పరిశోధనలు చేయవలసిన అవసరం వున్నదని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ ఆపుల సాంబశివరావు ఇటీవల ఇక్కడ సూచించారు.

తెలుగు సాంస్కృతిక సంవత్సరంగా 1975ను పరిగణిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ఏర్పాటు చేసిన ఉత్సవాలకి శ్రీ సాంబశివరావు రవీంద్రభారతిలో ప్రారంభోత్సవం చేస్తూ ఈ సూచన చేశారు.

జ్యోతి వెలిగించి ఆయన ప్రారంభోత్సవం చేశారు. సభకు ఆర్థిక మంత్రి శ్రీ పి.వి.జ. రంగారెడ్డి అధ్యక్షత వహించారు

తెలుగు సాహిత్యంలో ఎక్కువగా అనువాదాలు, అనువరణలే వచ్చాయి కాని, మౌలికమైన రచనలు చెప్పుకోదగిన స్థాయిలో లేవని శ్రీ సాంబశివరావు అభిప్రాయం వెలిబుచ్చారు.

మనదేశంలో వివిధ జాతుల సంస్కృతి వేరువేరు కాదని, అవిభేదంగా తెలుగుజాతి సంస్కృతి భారతీయ సంస్కృతికి అలంకారం మాత్రమేనని, భారతీయ సంస్కృతి మానవ సంస్కృతిలో అంగాలు మాత్రమేనని అన్నారు.

తెలుగుజాతి తెగలు తెగలుగా విడిపోకుండా ఉండేందుకు ఎలాంటి ఉత్సవాలు దోహదం చేస్తాయో అన్న అనుమానం కలుగుతుందని శ్రీ సాంబశివరావు ఒక అభిప్రాయం వెలిబుచ్చారు.

(ఇందుకు సంబంధించిన వార్త అంధ్ర సంతవరకు మొన్ననే ఇచ్చాము)

రైల్వే మంత్రిగా శ్రీ త్రిపాఠి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— కేంద్ర నౌకాయాన శాఖమంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠిని రైల్వేశాఖ మంత్రిగా నియమించారు.

శ్రీ ఎల్. ఎన్. మిశ్రా మృతివలన ఈ ఖాళీ ఏర్పడింది.

కేంద్ర నౌకాయాన శాఖను పోర్టు పోలియో లేని మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ స్వీకరించారు.

హిందూస్తాన్ షిప్ యార్డ్ స్టాల్‌కు బహుమతి

హైదరాబాద్ ఎగ్జిబిషన్‌లో

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ఇక్కడి అఖిలభారతపారిశ్రామిక ప్రదర్శనలో ప్రత్యేకంగా వాల్తేరు హిందూస్తాన్ నౌకా నిర్మాణకేంద్రం బహుమతిని గెలుచుకున్నది.

నౌకా కేంద్రం ఏర్పాటు చేసిన స్టాల్‌ను సందర్శించిన వారిలో కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ జగ్ జీవన్‌రాం, హోం శాఖ సహాయ మంత్రి శ్రీ ఓం మెహతా, రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. జనారెడ్డి తదితర ప్రముఖులు వున్నారు. లక్షలాది ప్రజలు హిందూస్తాన్ నౌకా నిర్మాణ కేంద్రం సాధించిన పురోగతిని ఈ స్టాల్ లో చూశారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నరు శ్రీ ఎస్. చిన్నారెడ్డి బహుమతిని అందజేశారు.

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11— ఈనాముల రద్దు చట్టాన్ని 1957 లోనే చేసినప్పటికీ, చట్టంలోని ఒక లోపంవల్ల పోరాటం జరుగుతోంది. మత సంస్థలకు చెందిన భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవడం 17 సంవత్సరాలుగా సాధ్యపడడం లేదు.

శాసనసభలో శ్రీ శ్రీ వి. వాసుదేవ రెడ్డి ప్రశ్నకు సమాధానంగా రెవిన్యూ మంత్రి శ్రీ పి. నరసారెడ్డి ఈ విషయం తెలియజేస్తూ, చట్టాన్ని సవరించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనీ సవరణ బిల్లు ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టగలమని చెప్పారు.

ఒక అనుబంధ ప్రశ్నకు జవాబుచెబుతూ తెలంగాణా ప్రాంతంలో పోరాడుతోంది. మత సంస్థలకు చెందిన భూములు ఇప్పటికే ప్రభుత్వం ఆధీనంలో వున్నాయని మంత్రి తెలియజేశారు

రామయపట్నం రేవు అభివృద్ధి

ప్రకాశం జిల్లాలోని రామయపట్నం రేవు అభివృద్ధిపై, కర్కరాజ్య సమితి అభివృద్ధి సంస్థ ఓడరేవుల బృందం ఒక నివేదికను సమర్పించిందని మత్స్య శాఖ మంత్రి శ్రీ డి. మునుస్వామి శ్రీ ఎం. ఆదివారాయణ రెడ్డికి తెలియజేశారు

తుఫానుల సమయంలో ఉత్తరపువైపున ఇనుక కొట్టుకువచ్చడంవల్ల నిర్మాణం, నిర్వహణ వ్యయం పెరగకుండా అవకాశం (అయిదు కొట్లకు పైన) వున్నందువల్ల అక్కడి రేవు నిర్మాణానికి ఒడలు పడవల జెట్టీ ఏర్పాటుచేయడం వాంఛనీయమని బృందం సూచించిందని మంత్రి తెలివారు.

ఈ సూచనను బెంగుళూరులోని ఒకనిపుణుడు ఎదిరిస్తున్నారని అనివేదికఆధారంగా తుది చర్య గైకొంటామని మంత్రి చెప్పారు.

కర్ణాటక ఎట్లిక్ వర్క్స్ మంత్రి శ్రీ చెన్న బసప్ప కావేరి నదీజలాల సమస్యపై కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మినహాయిదా ఒప్పందం వాస్తవ విరుద్ధమైనదని పేర్కొనినట్లు దావణగిరి వార్త.

పి.సి.సి. అధ్యక్షునిచే ప్రదేశ్ ఆర్థిక మండలి ఏర్పాటు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 10— నాగార్జునసాగర్‌లో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల శిబిరంలో గైకొన్న నిర్ణయానికి అనుగుణంగా నేడు ఈ కింద వారితో ప్రదేశ్ ఆర్థిక మండలిని పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ విరిమాదనేని వెంకటనారాయణ ఏర్పాటు చేశారు.

శ్రీయుతులు వి.వి. రాజు, పిడతల రంగారెడ్డి, కె.ఎల్.ఎన్. ప్రసాద్, పెండెకంటి వెంకటసుబ్బయ్య, ఎం. అనంతం, ఎం.ఎస్. సంజీవరావు, పి. అంకిరెడ్డి ప్రసాదరావు, ఎం. సుదర్శనం, టి. వెంకట్రామయ్య, జి.వి. అంజనేయశర్మ, పి.ఎల్. భండారీ, ప్రొఫెసర్ పార్థసారథి, డాక్టర్ హెచ్. కె. మజుందార్, ప్రొఫెసర్ జె. సత్యనారాయణ, డాక్టర్ వహీరుద్దీన్‌ఖాన్, ఎన్. ఎ. నాయుడు, దిల్వాంత్‌సింగ్, డాక్టర్ ఆర్. వి. రావు, ఎన్. వి. రావు, కట్టా బిల్వంత రెడ్డి, ఎన్. ఎస్. ఆర్. శాస్త్రి వి ఎస్ మణి మాచెర్ల రామారావు కె. వి. సోమయాజులు, కె. ఎస్. దత్.

"భారత రత్న" అవార్డు ప్రదానం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10—మాజీ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరికి "భారత రత్న" అవార్డును రాష్ట్రపతి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ నేడు ప్రదానం చేశారు

ఈ సందర్భంలో రాష్ట్రపతి భవనంలో జరిగిన ప్రత్యేక ఉత్సవానికి ప్రధాని, కేంద్ర మంత్రులు, సీనియర్ అధికారులు హాజరయ్యారు చిరుదును శ్రీ గిరి పిక్కరిస్తున్నప్పుడు సభకు హాజరయినవారు లేచి నిలబడి దీర్ఘ హర్షధ్వానాలు చేశారు

1971 లో బంగ్లాదేశ్ యుద్ధం ముగిసిన వెంటనే ప్రధాని ఇందిరా గాంధీకి అప్పుడు రాష్ట్రపతి పదవిలో వున్న శ్రీ గిరి "భారత రత్న" బిరుదును ప్రదానం చేశారు

కాటన్ కార్పొరేషన్‌చే రాష్ట్రంలో పెద్ద ఎత్తున ప్రత్తి నిల్వల కొనుగోలు: కేంద్ర మంత్రి శ్రీ షిండే ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 10— ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ప్రత్తి ఉత్పత్తిదారులకు పెద్ద ఎత్తున సహాయం అందించడానికి, సహేతుకమైన ధరలకు ప్రత్తి నిల్వలను కొనుగోలు చేయడానికి కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సర్వత్ర గైకొనవున్నట్టు కేంద్ర వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ పి. పి. షిండే నేడిక్కడ విలేకరులతో సూచనప్రాయంగా వెల్లడించారు

మార్కెట్‌లో ఎల ప్రవేశించారి, కార్పొరేషన్ సరసమైన ధరలకు అవసరమైన మార్కెటింగ్ మద్దతును రైతులకు ఎలా ఇవ్వాలన్నది ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆయన అన్నారు ఇందువిమిత్తం కార్పొరేషన్‌కు అవసరమైన నిధులను అందుబాటులోకి తేవడానికి చర్యలు గైకొనడం జరుగుతున్నదని ఆయన తెలియచేశారు.

త్వరగా ఈ విషయంలో నిర్ణయం గైకొనాలని ప్రభుత్వం ఆతురతలో వున్నదని, అవసరమైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించకపోతే, భవిష్యత్తులో ఉత్పత్తి దెబ్బతినగలదన్న విషయం ప్రభుత్వానికి తెలుసునని శ్రీ షిండే చెప్పారు.

ఆంధ్రలోను, ఇతర రాష్ట్రాలలోను పొడుగు పింజ ప్రత్తి ఉత్పత్తి విషయంలో జరిగిన పురోగతి గణనీయమైనదని శ్రీ షిండే అన్నారు.

ఉత్పత్తి పెరుగుతూ వస్తున్నందుకు కొనసాగించడానికి ఒక దీర్ఘకాలిక వ్యూహాన్ని రూపొందించడానికి కూడా ప్రభుత్వం యత్నిస్తున్నదని ఆయన అన్నారు.

ఫిబ్రవరి ఏడవ తేదీన జరిగిన సమావేశంలో ప్రస్తుత సమస్యను గురించి చర్చించారు. ఆర్థిక మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం, వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. భట్టోపాధ్యాయ, హౌసింగ్ మంత్రి శ్రీ కె. రఘురామయ్య, కొందరు పార్లమెంటు సభ్యులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ రఘురామయ్య వివరణ

మార్కెట్‌లో కాటన్ కార్పొరేషన్ ప్రవేశం, చెల్లించవలసిన ధరలు మొదలైనవన్నీ అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని శ్రీ రఘురామయ్య నేడు విలేకరులతో చెప్పారు ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం కనుగొనవలసిన అవసరాన్ని అందుకు పరిస్థితిలోని అన్ని అంశాల గురించి ఈ సమావేశంలో చర్చించడం జరిగిందని శ్రీ రఘురామయ్య నేడు విలేకరులతో చెప్పారు ఈ సమస్యకు త్వరితగతిన పరిష్కారం కనుగొనవలసిన అవసరాన్ని అందుకు పరిస్థితిలోని అన్ని అంశాలు

డిమాన్‌స్ట్రేటర్లు, టీచర్లు ప్రమోషన్

విద్యాశాఖ కార్యదర్శి హామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 11— కళాశాలలలో టీచర్లనూ, డిమాన్‌స్ట్రేటర్లనూ పనిచేస్తున్న పోస్టు గ్రాడ్యుయేట్ (ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణులైనవారు) అధ్యాపకులను అసిస్టెంట్ లెక్చరర్లుగా ప్రమోషన్ చేసే విషయం పాను భూతితో ఎరిశీలించడం జరుగుతుందని విద్యాశాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ నిన్న ఒక ప్రకటనద్వారా హామీ ఇచ్చారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ డి సూర్యప్రకాశరెడ్డి, శ్రీ ఎల్. ఎస్. రాజు, శ్రీ వి. ఎలమందరావు, శ్రీ కె నాగయ్యలు నిన్న విద్యాశాఖ కార్యదర్శిని కలుసుకుని ఈ సూచన చేశారు.

సంతాన్ హాస్పిటల్

డా॥ కె. ఎస్. సయని

యం. ఎ. యం. యస్. (పంజాబ్)

దేశమంతటా వీరి సలహాలను పాటించిన వేలాదిమంది దంపతులకు సంతానప్రాప్తి కలిగింది. శ్రీను పరీక్షించుటలో చిడ్డాక్టరు దంపాసయని మరియు నరులు వీరికి సహాయపడెదరు. మీ స్వంత నగరములో మమ్ములను సంప్రతించుట ద్వారా ఈ అవకాశాన్ని వినియోగించుకొనగలరు

హైదరాబాద్‌లో

కాయి శ్రీనివాసనిలయం, హబీబ్‌గూడ సికింద్రాబాద్, ఉప్పల్ రోడ్, సర్వే ఆఫ్ ఇండియా లేదా ఎన్.జి ఆర్ ఐ కాలనీకివెళ్లే మార్గములో దస్సూరాట్లు నెం 18 సికింద్రాబాద్ నుండి నెం. 92 కోఠీనుండి ఆర్ ఆర్. లాబ్స్

కార్య క్రమము :

28-1-75 నుంచి 10-2-75వరకు
10-3-75 నుంచి 21-3-75 వరకు.

నెల్లూరులో

ఇంటి నెం. 23/445, వహాబ్ టి. సుబ్రాదు బస్‌స్టాండ్, నెల్లూరు-1
25-2-75 నుంచి 6-3-75 వరకు.
5-4-75 నుంచి 10-4-75 వరకు.

విజయవాడలో

శ్రీ రాజరాజేశ్వరినిలయం పోస్టాఫీసురోడ్ రాజమండ్రిదగర్ పేటపక్కన్ శ్రీ కళ్యాణ ఎడ్డు ఎటమను, విజయవాడ-3.
13-2-75 నుంచి 22-2-75 వరకు
24-2-75 నుంచి 1-4-75 వరకు

ఢిల్లీ (హెడ్ ఆఫీసు) లో

23-ఎ, ప్రహ్లాద మార్కెట్, కరోల్‌బాగ్ ఢిల్లీ-5. ఫోను 580582
12-4-75 నుంచి 20-4-75 వరకు
27-6-75 నుంచి 8-7-75 వరకు

పనివేళలు ఉ॥ గం. 10-00 ల నుంచి సా॥ గం. 4-00 ల వరకు

సంవత్సరం మంతటా అన్ని కేంద్రాలకు సర్వీసు చేస్తాడు

PRAVIN INDI

వర్గీకృత ప్రకటనలు

పుస్తకములు

హోమియోపతి సారూప్యౌషధశాస్త్రం
1. శా. ఏ వ్యాధికి ఏ ఔషధమునూచించును
2. శా. ఔషధముయొక్క గుణవర్ణన.
3. శా వ్యాధులకుఉపయోగించుఔషధములు.
వెల: రు 6-50 పోస్టేజి అదనం.
బాలసరస్వతి బుక్ డిపో. మద్రాసు-1.

ప్రకటన

గుడివాడ టవునులో వెంబేసియున్న శ్రీకన్యకా పరమేశ్వరీ, శ్రీ నగరేశ్వర, శ్రీజనార్దనస్వామివార్ల ఆలయముల తరపున ధర్మకర్తల సంఘం అధ్యక్షులు మున్నలూరి వెంకట నరసింహారావు బ్రహ్మోత్సవం ఇందు మూలముగా ఎల్లరకు తెలియచేయునది ఏమనగా:-

శ్రీ మండల సుబ్బయ్యగారి కుమార్తు శేషగిరిరావు నా॥ గుడివాడ

గుడివాడలోని RS 192/B నెంబరులోని యు 1-00 మాగాని భూమిలోగల అనంతరపు హక్కులను మా సంఘమునకు రూ. 2 000/-లకు విక్రయించుటకు ఏర్పాటు చేసికొని యావత్తు క్రయధనం మావద్ద తీసుకొని 15-2-75 నాడు క్రయ అగ్రిమెంటును వ్రాయించి ఇచ్చినాడు దర్శిలా అపులు కి వచ్చిన ఆంధ్ర ప్రదేశ్ Prohibition of Alitnation of urban properties ఆర్డినెన్సు, చట్టముల వల్ల క్రయ దస్తావేజు వ్రాయించి ఇచ్చుటకు వారికి వీలు కలుగలేదు సదరు చట్టము రద్దు అయిన వెంటనే వదరు శేషగిరిరావుగారు మా సంఘం పేర క్రయదస్తావేజు వ్రాయించి ఇవ్వగలరనియు, ఎ ఇతరులకు సదరు ఆస్తితో ఎట్టి తోడ్పాటులేదనియు ఇందుమూలముగా ఎల్లరకు తెలియపర్చబడినది

ఎ. అందలము.
అడ్వకేటు.

"ఎరువుల పంపిణీకి ఇప్పటి పద్ధతి సక్రమమే"

అసెంబ్లీలో శ్రీ చొక్కారావు ప్రకటన: మెరుగైన విధానం సూచిస్తే పరిశీలించగలమని హామీ

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11 — ఎరువుల పంపిణీలో అవకతవకలు, ఖమ్మం జిల్లాలో కొందరు డీలర్లను అంతరంగిక భద్రతా చట్టంక్రింద నిర్బంధించడం నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రముఖంగా ప్రస్తావనకు వచ్చాయి.

పంపిణీవ్యవస్థ సక్రమంగానే వున్నదని వ్యవసాయ మంత్రి శ్రీ జె. చొక్కారావు అన్నారు. కాని, ఎలుపులు సభ్యులు పంపిణీలో జరిగిన అవకతవకలను ఉదహరించినపుడు ఆయన వాటిని అంగీకరించారు.

ఎరువులు సక్రమంగా పంపిణీకావడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవలసిందిగా తాము కలెక్టరును ఆదేశించామని మంత్రి చెప్పారు. అ లేకాక, ప్రస్తుత పంపిణీ పద్ధతికన్నా మెరుగైన పద్ధతిని సభ్యులు సూచిస్తే పరిశీలించడానికి తాము సిద్ధంగావున్నామని కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. వెంకటరత్నం అడిగిన ప్రధాన ప్రశ్నకు సమాధానం చెబుతూ, అన్ని జిల్లాలలోను పంపిణీచేయవలసివున్న 69 లక్షల కాప్తులకుగాను, 65 లక్షలు పంపిణీచేయడం జరిగిందని, మిగతావి కొన్ని ఇబ్బందుల వల్ల పంపిణీచేయడం జరగలేదని శ్రీ చొక్కారావు తెలియజేశారు మిగతా కాప్తులు ఎంచిపెట్టడానికి కలెక్టరు చర్యలు తీసుకొంటున్నారని ఆయన చెప్పారు.

కాప్తులు ఇవ్వని సందర్భాలలో వ్యవసాయశాఖ సహాయ అధికారుల అనుమతిపై ఎరువులు ఇవ్వడం జరుగుచున్నదని. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించి, పంపిణీవ్యవస్థను చేసేందుకు చర్యలు గైకొంటున్నామని మంత్రి అన్నారు

గ్రామాభివృద్ధి అధికారులు తమ చిత్తం వచ్చినట్టు ఎరువులు ఎంచుతున్నారని శ్రీ వసంత నాగేశ్వరరావు ఫిర్యాదు చేశారు గ్రామ స్థాయి కమిటీల అనుమతి లేకుండా ఎరువులుపంపిణీ చేస్తున్న వారిపై ఎట్టి చర్యలు గైకొనలేదని ఆయన అన్నారు.

కొన్ని ఫిర్యాదులపై చర్యలు గైకొన్నామని, రాబోయేరుతు ఎరువుల పంపిణీ సంతృప్తికరంగా వున్నదని మంత్రి చెప్పారు.

ప్రీటెట్ చేసిన కాప్తులన్నీ పంపిణీ కాలేదని శ్రీ ఎన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. 10వేల కాప్తులపై పంటకం పెట్టడం హక్కిదారుకు అనాధ్యమని, పరితంగా, నెల్లూరు జిల్లాలో అందరికీ కాప్తులు అందలేదన్నారు.

అనంతపురం జిల్లాలో వాణిజ్యపంటలు వేసిన వారికి ఒక్క కిలోకూడా ఎరువు యివ్వలేదని శ్రీ జి రామచంద్రారెడ్డి ఫిర్యాదు చేశారు.

తగినంత ఎరువుల విత్తులు వున్నప్పటికీ పంపిణీ సక్రమంగా జరగలేదని, రమకు కూడా కొన్ని ఫిర్యాదులు అందాయనీ సక్రమంగా పంపిణీ జరిగేటట్లు చూడవలసిందిగా కలెక్టరును ఆదేశించామని శ్రీ చొక్కారావు చెప్పారు.

విశాఖపట్నం జిల్లాలో నలుగురైదుగురు వెడితేకాని అధికారులు ఎరువులు యివ్వలేదని శ్రీ పి వి. రమణ ఫిర్యాదు చేశారు.

మంత్రి సమాధానమిస్తూ, కొన్ని చోట్ల డీలరు లెరని, మరికొన్ని చోట గోదాములు కూడా లేవని తెలిపారు, అందువల్లమరిన్ని గోదాములు ఏర్పాటు చేయవలసిందిగాను, తమ సొంత ఫండులనుంచి ఎరువులు కొనుగోలు చేసి గ్రామాలకు సరఫరా చేయవలసిందిగా ఆదేశించినట్టు ఆయన తెలిపారు ఈ పద్ధతి కృష్ణా జిల్లాలో చక్కగా పని చేసిందని ఆయన అన్నారు.

కడప జిల్లాకు చెందిన శ్రీ ఎస్. పి. నాగిరెడ్డి ఒక్కరే, ఎప్పుడు పంపిణీ వ్యవస్థ సంతృప్తికరంగా పనిచేస్తున్నట్టు చెప్పిన కాంగ్రెసు సభ్యుడు.

చిత్తూరు జిల్లాలో గ్రామస్థాయి కమిటీలు యిచ్చిన జాబితాలను ఆమోదించడానికి సమితి సమావేశాలు ఏర్పాటు చేయడంలో విపరీతమైన జాప్యం జరిగిందని ఫిర్యాదు చేశారు.

హరిజనులకు ఎరువులు సక్రమంగా ఇవ్వడంలేదని. హరిజనులకు ఇవ్వడానికి ప్రయత్నించిన గుంటూరు జిల్లాలోని హరిజన అధికారిని బదిలీచేశారని శ్రీ దాసరి ఎకాశం ఆరోపించారు.

హరిజనులు, చిన్న రైతులకు సమృద్ధిగా ఎరువులు ఇచ్చినట్టు మంత్రి చెప్పారు.

కాంప్లెక్స్ ఎరువులు కూడా ఇవ్వాలన్న శ్రీ యిర్లపాటి వెంకట్రావు సూచనను మంత్రి పరిశీలించడానికి అంగీకరించారు.

ఖమ్మం జిల్లాలో ఆరుగురు ఎరువుల వర్తకుల అరెస్టు

శ్రీ చేకూరి కాశయ్య ప్రశ్నకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ, ఖమ్మంజిల్లాలో గత సంవత్సరం జనవరి ఒకటవ నిర్బంధంలో కి తీసుకుని, ఆ తర్వాత విడుదల చేసిన ఎరువుల వర్తకులు ఆరుగురి పేర్లను తెలియజేశారు. ఫిర్యాదులు అందిన ఎరువుల వర్తకుల రికార్డులను స్వాధీనం చేసుకొని విచారణ జరుపుతున్నట్టు ఆయన తెలిపారు

తీవ్రమైన అక్రమాలు జరిగినట్టు వెల్లడైన సందర్భాలలోనే అంతరంగిక భద్రతా చట్టంకింద జిల్లాకలెక్టరు చర్యలు తీసుకున్నారని ఆయన చెబుతూ, కలెక్టరు పక్షపాత దృష్టితో, తొందరపాటుతో వ్యవహరించారనడాన్ని ఖండించారు.

అంతరంగిక భద్రతా చట్టంకింద నిర్బంధించినవారిని ఎందుకు వదలివేశారని, 1972 లో నిర్బంధించినవారిపై ఎందువల్ల చర్య తీసుకోలేదని శ్రీ కాశయ్య ప్రశ్నించారు

అరుగురిలోను ఇద్దరిని సలహా సంఘం సిఫారసుపై వదలివేశారని. మూడు నెలల నిర్బంధం అనంతరం తాము సక్రమంగా నడుచుకుంటామని విజ్ఞప్తి చేసుకున్నందున మిగతా నలుగురిని వదలివేశారని ముఖ్యమంత్రి చెప్పారు. 1972 లో అరెస్టు చేసిన వారిపై కేసులు పెట్టినట్టు కూడా ముఖ్యమంత్రి చెప్పారు

నిర్బంధించేటపుడు ఎందుకు వదలివేశారని శ్రీ శ్రీరాములు సూటిగా ప్రశ్నించగా, ఎల్లకాలం నిర్బంధంలో వుంచజాలమని. డిటెన్యూ ప్రయోజనం తీరినందున వదలివేశామని ముఖ్యమంత్రి బదులు చెప్పారు.

నలుగురినీ వదలివేయరాదని సలహా సంఘం సూచించినపుడు వారిని ఎందుకు వదలి వేశారని శ్రీ శ్రీనివాసులురెడ్డి అడిగారు. ఖమ్మం ముఖ్యమంత్రి స్వంతజిల్లా కావడమూ లేక ఒత్తిడి వల్లనా అని ఆయన ప్రశ్నించారు

ముఖ్యమంత్రి - నాకు సొంతరాష్ట్రం వున్నదిగాని, సొంతజిల్లాలేదు. నామీద ఒత్తిడిలేదు.

చిన్నరైతులపైప్రత్యేక శిస్తు సబబా?

అసెంబ్లీలో శ్రీ ఎం. నాగిరెడ్డి ప్రశ్న

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11—వాణిజ్యం పంటలపై ప్రత్యేక శిస్తు వేయడంలో గిల్లలోపాలను నిన్న శాసనసభలో చర్చలో సి.పి.ఐ. సభ్యుడు శ్రీ మందపాటి నాగిరెడ్డి సోదాహరణంగా వివరించారు.

అర్జినెన్సులు జారీచేసిన అనంతరం ఒక తహసిల్దారు జారీచేసిన సర్క్యులరును ఆయన ఉదహరిస్తూ, ఒక సర్వే నంబరులో వున్న భూమిలో పసిరి అన్న పంటలను ప్రభుత్వం వాణిజ్యం పంటలుగానే ఎరిగిస్తున్నదని అన్నారు. తనకుగల కొంచెం భూమిలో స్వంత వాడకానికి వివిధ రకాల పంటలు వేసినప్పటికీ ఆ ప్రత్యేక శిస్తు తప్పడంలేదని ఆయన చెప్పారు.

నా సర్వే నెంబరులో రెండు ఎకరాలువున్నదనుకొండి. కూరగాయలు, గోధుమ, మిరప,పండ్లచెట్లు, నా స్వంత వాడకానికి మిత్తం వేయాలనుకుంటాను చిన్నమడిలో మిరపలు వేసిన కారణంవల్ల, మొత్తం పంటలను వాణిజ్యం పంటలుగా ప్రభుత్వం ఎరిగిస్తున్నదని,ఇదిన్యాయమా అని శ్రీ నాగిరెడ్డి ప్రశ్నించినపుడు రెవిన్యూ మంత్రి నోట్స్ తీసుకోవడం, ముఖ్యమంత్రి చిరునవ్వు నవ్వడం కనిపించింది

"మద్రాసుకు కృష్ణనీరు సరఫరా చేయలేము"

కౌన్సిల్‌లో మంత్రి ప్రకటన

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 11—కృష్ణానదీ జలాల వివాదానికి తుది పరిష్కారంయింకా రానందువల్ల, మన వ్యవసాయానికి అవసరమైన నీరు పరిశోధించడంవల్ల మద్రాసు ప్రజలకు మంచినీటి కమిత్తం,రాష్ట్రంవారా నుంచి 5 టి ఎం.సి ల నీరు సరఫరా చేసే అవకాశంలేదని. నీటిపారుదలశాఖ శ్రీ వి కృష్ణమూర్తి నాయుడు నిన్న శాసనమండలిలో వివరించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ కె సూర్యప్రకాశరావు వేసిన ప్రశ్నకు మంత్రి సమాధానం చెబుతూ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర కర్ణాటక ప్రభుత్వాలను ఒక్కొక్కరు అయిదు టి ఎం. సి. ల నీరు వంతున కృష్ణాజలాలను మద్రాసుకు సరఫరా చేయాలని చేసిన సూచనను అంగీకరించడం ఈ కారణాలవల్ల సాధ్యపడలేదని మంత్రి తెలియజేశారు.

అయితే, మహారాష్ట్ర, కర్ణాటక ప్రభుత్వాలు నీటి సరఫరాకు అంగీకరించినప్పుడు, అవి సరఫరాచేసే పది టి.ఎం.సి.ల నీరు మద్రాసుకు చేరవేయడంలో తోడ్పడడానికి సిద్ధంగావున్నామని మంత్రి తెలియజేశారు

నాగార్జునసాగర్ నిర్మాణం తదుపరి కూడా నీరు చాలా పెద్ద మొత్తంలో సముద్రంలో కలుస్తున్నది కృష్ణాజిల్లాలో దాన్యకు శాశ్వత నీటి వసరాలు సమకూర్చడానికి ఆ నీటిని పులిచింతల రిజర్వాయరుకు మళ్ళించి ప్రతిపాదనలులేవని శ్రీ ఎగడ కోటయ్య వేసిన అనుబంధ ప్రశ్నకు మంత్రి సమాధానంగా చెప్పారు

రాష్ట్ర ప్రభుత్వం విత్తనాల సంస్థను నెలకొల్పాలన్న ప్రతిపాదనవున్నదని. అది కార్యరూపం దాల్చినప్పుడు ఖమ్మం జిల్లా అశ్వారావుపేటలో వున్న 6000 ఎకరాల యాంత్రిక కృత వ్యవసాయ క్షేత్రాన్ని న్యాయిక చేసుకునే విషయం ఆలోచించడం జరుగుతుందని. వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు శ్రీ ఎన్ రామకృష్ణయ్య వేసిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

టైపురైటింగ్ మెకానిజం పరీక్ష

అసెంబ్లీలో మంత్రి హామీ

హైదరాబాదు, ఫిబ్రవరి 11— టైపురైటింగ్ ఎరిక్షిన్ ఉత్తీర్ణులు కావడం లేదా తప్పిపోవడానికి మెకానిజం ఎరిక్షిలో పరిజ్ఞానంలేకుండా చేసే అంశాన్ని ప్రభుత్వం ఎరిక్షిస్తుందని సాంకేతిక విద్యాశాఖ మంత్రి శ్రీ కట్టం శ్రీరామమూర్తి నిన్న శాసనసభలో శ్రీ ఎ శ్రీరాములు అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు

ప్రస్తుతం మెకానిజం ఎరిక్షిలో తప్పిన విద్యార్థి మొత్తం టైపురైటింగ్ పరీక్షలో తప్పినట్లుగా ఎరిగణించడం జరుగుతున్నది.

కర్నూలులో విద్యార్థుల పికెటింగ్: హోటల్ రేట్లు తగ్గించాలని కోరుతూ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కర్నూలు, ఫిబ్రవరి 11— హోటళ్ళరేట్లు తగ్గించాలని కోరుతూ గ్రామీణ కళాశాలలు, హైస్కూళ్ళ విద్యార్థులు గతనెల 29 నుంచి ఎట్టణంలో నిజామియాహోటళ్ళ ఎదుట పికెటింగ్ చేస్తున్నారు.ఎట్టణంలోని డీలక్స్ హోటళ్ళు కర్నూలు సలహాపై కాఫీరు 30 పైసల నుంచి 40 పైసలకు పెంచాయి

కాఫీధర ఎదిపైసలు తగ్గించాలనీ, టిఫిన్‌బండారాలు సాధారణంగా ఇవ్వాలనీ విద్యార్థులు కోరుతున్నారు కర్నూలు ఎట్టణంలో 127 హోటళ్ళు వున్నాయి వాటిలో 45 మంది హోటల్ యజమానుల సంఘంలో సభ్యులు

ఆహారధాన్యాల ధరలు, నిర్వహణవ్యయం పెరిగిపోయింది. ధరలు తగ్గించడం సాధ్యంకాదని అసోసియేషన్ వారు అంటున్నారు రాష్ట్రంలో నిజిరర ఎట్టణాలలో పోల్చినపుడుకర్నూలులో ధరలుఎక్కువకాదని వారి వాదన.

ఆందోళనకు విద్యార్థి ఫెడరేషన్ కర్నూలు జిల్లా శాఖ నాయకత్వం వహిస్తున్నది.

జిల్లా వాణిజ్యమండలి 11 వ వార్షికోత్సవం

కర్నూలు జిల్లా వాణిజ్యమండలి 11 వ వార్షికోత్సవం మొన్న శ్రీ కె ఇ మాదన్న అధ్యక్షతన జరిగింది

సభకు శ్రీ ఎస్ కద్దూ ప్రారంభోత్సవం చేశారు. కార్యదర్శి మండలి అధ్యక్షుడు శ్రీ కేశవయ్య స్వాగతం ఎలుకుతూ, దేశమంతటా ఒకే విధమైన అమ్మకం పన్నుల విధానం వుండాలని కోరారు ఒక పాయింట్ పద్ధతిపై పన్నులు వుండాలన్నారు.

ఆహార కల్తి నిరోధక చటాన్ని ఆయన విమర్శిస్తూ దానిని రద్దు చేయాలని. విజ్ఞులైన నేరస్తులను శిక్షించాలని విజ్ఞప్తిచేశారు

శ్రీ ఎన్. ఎస్ గుప్త శ్రీ చంద్రకాంత్‌షా, శ్రీ పాలాది రామయ్య ప్రభృతులు కూడా ప్రసంగించారు శ్రీ మాధవస్వామి వందన సమర్పణ చేశారు

కొత్త కార్యవర్గం

శ్రీ కె బి శేషయ్య అధ్యక్షుడు. శ్రీ కె వెంకటాచలం చెట్టి ఎనాని కార్యదర్శిగా మరి 20 మంది సభ్యులతో నూతన కార్యవర్గం ఎన్నికైంది

బహిరంగ సభ

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో, శ్రీ ఎం. ఎ గఫూర్ అధ్యక్షతన నిన్న కొండారెడ్డి బురుజువద్ద బహిరంగసభ జరిగింది

విద్యార్థులకు, డి ఆర్. ఒ.కు మధ్య కుదిరిన ధరలను హోటల్ యజమానులు అమలు ఎరిస్తే సమ్మె, పికెటింగ్ విరమించాలని విద్యార్థులు తీర్మానించారు. ఒప్పందంలోని రేట్లను అమలుఎరచకపోతే కొంతమేరకు జరుగుచున్న ఆందోళనను ఉధృతం చేయాలని కూడా విద్యార్థులు పిలుపునిచ్చారు.

విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ భాస్కరరెడ్డి ప్రసంగిస్తూ, అధికారులు అంగీకరించిన ధరలను అమలు ఎరచనట్లయితే తర్వాతి తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వుంటుందని హెచ్చరించారు.

ప్రజలమాటను హోటల్ యజమానుల సంఘం ఎట్టించుకొనకపోవడంఎట్ల అయిన విచారం వెలిబుచ్చారు

శ్రీ సాయిబాబాకూడా ప్రసంగించారు



శ్రీ ప్రత్తి సత్యనారాయణ గారికి మీరు ఇంటి నుండి పెళ్లి సప్పటి నుండి మీ చటుంబ సభ్యులమైన మేము బెంగలో యున్నాము. మీ ధార్యనగు నేను బోజనము మానివేసి బెంగలోయున్నాను గాన మీరు వెందనే బయలుదేరి ఇంటికి రాగోరుచున్నాను

పి. సత్యవతి

హెచ్చరిక నోటీసు

నెం ఎం వై ఎన్. 1867

మా క్లయింట్ - ది గవర్నమెంట్ సోప్ ఫ్యాక్టరీ, గవర్నమెంట్ ఆఫ్ మైసూర్, పోస్టుబాక్స్ నెం. 5331, బెంగుళూరు - 560055 వారు సబ్బుల విషయంలో ఎం వై ఎన్ 1867 నెంబరు క్రింద రిజిస్టర్ చెయ్యబడి, క్లాసు 3లో చేర్చబడి, దైనందిన "మైసూర్ శాండల్‌సోప్" అను మాటలుకల ట్రేడ్‌మార్కును రిజిస్ట్రు ప్రొప్రయిటర్లని ఇందుమూలంగా ప్రజలకు, వ్యాపారస్థులకు తెలియజెయడమైనది

నీతినియమాలు లేని కొందరు 'శాండల్ సబ్బుల' పలెనే కనపించేవిధంగా మోసంగా మా క్లైంట్ల హక్కులకు విన్నంగా అటువంటి ట్రేడ్‌మార్కునే పోలివున్న నకిలీ సబ్బులు తయారు చేసి మా క్లైంట్ల నాణ్యమైన సబ్బులుగానే తమ సరకును చెలామణి చేస్తున్నారని మా క్లైంట్లకు ఇటీవలనే తెలియవచ్చినది.

సబ్బులందే అట్టపెట్టె మీది డిజైను, రంగు, ఎర్రతెలుపు యాజమాన్యంపైన పేర్కొనబడిన మా క్లైంట్లదే అయివున్నందున ఎవరైనా వ్యక్తులు/లేదా సరంలు సదరు రిజిస్టర్డు ట్రేడ్‌మార్కునురంగులవిధానాన్ని అక్షరాలపొందికను జనరల్ గెటప్‌ను సబ్బులవిషయంలో ఉల్లంఘించినా, మా సరుకుగా సే చెలామణిచేసినా, ఇమిటేట్ చేసినా సివిల్/క్రిమినల్ చర్యలు తీసుకొనబడగలవు కనుక అటువంటివట్టనిరుద్ధమైనఇమిటేషన్‌లనుఉపయోగించవలదనిఇందుమూలంగామరోసారి హెచ్చరించడమైనది.

(సం) ఎం ఆర్ లక్ష్మీనారాయణరావు,
రిజిస్టర్డు ట్రేడ్‌మార్క్స్ ఏజెంటు
ది ఆల్ ఇండియా ట్రేడ్‌మార్క్స్ ఎజెన్సీ,
విశ్వేశ్వరపురం, బెంగుళూరు-4

MCA/MSIL-WN

7వ జాతీయ పుస్తక ప్రదర్శన

సిటీ సెంట్రల్ లైబ్రరీ

అశోక్ నగర్

హైదరాబాద్

చివరి రోజు ఆదివారం 16-2-75 తేదీన ఉదయం గం. 11-00 ల నుంచి రా॥ గం. 9-00 ల వరకు విజిటర్లకుగాను ప్రదర్శన తెరచి వుంచబడును.

మీ సేవకొరకై అజంతా ట్రాన్స్‌పోర్టు (రిజిష్టర్డు)

వారి మరొక క్రొత్త బ్రాంచి

మా 27వ బ్రాంచి మెయిన్‌రోడ్, మంచిర్యాలలో

12-2-75 (ఉ॥ గం. 11-30 లకు) ప్రారంభించుచున్నామని తెలియపర్చుటకు సంతసించుచున్నాము.

ప్రారంభకులు : శ్రీ అర్జునరావు,
అదిలాబాద్ జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు

సభాధ్యక్షత : శ్రీ కె వి. రామయ్య, చైర్మన్,
అగ్రికల్చరల్ మార్కెటింగ్ కమిటీ, మంచిర్యాల.

వందన సమర్పణ శ్రీ కె. వెంకటయ్య, ఎడిటరు, మంచిర్యాల.

(హెడ్ ఆఫీసు : 15-8-514/2 బేగంబజార్, ఫీల్‌ఖానా, హైదరాబాద్-500012, ఆం ప్ర. ఫోను: 43367. 45360)

షార్ట్ చిట్ టెండరు నోటీసు

నెం. DB/337M

Dated 31-1-1975

దిగువ తెలియపర్చబడిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు దిగువ పేర్కొన్న కరగతి రిజిస్టర్డు కాంట్రాక్టర్ల నుంచి 13-2-1975 తేది మ॥ గం॥ 3-00 ల వరకు సూపరింటెండింగ్ ఇంజనీర్, పి డబ్ల్యు డి (ఐ బి) అనంతపురం సర్కిల్ అనంతపురం వారిచే అనంతపురంలోని వారి కార్యాలయమువందు తీసుకోబడును.

వ. నెం.	పనియొక్క పేరు	కంట్రాక్టరు కరగతి	ఎర్నెస్టుమని డిపాజిట్	పని పూర్తి చేయుకాలం	టెండర్ ఫారం అమ్మే తేదీలు	టెండర్ స్వీకరించు తేదీలు	టెండర్ తెరచు తేదీలు	ప్రతి టెండరు షెడ్యూలు ఖరీదు (ఎటువంటి పరిస్థితులలోనూ వాపసు యివ్వబడదు)
(1)	కర్నూలు జిల్లా ఆదోని తాలూకా సుంకేశ్వరి (V) సమీపమున చిన్నతుమలం వాగుపై అనికట నిర్మించుట	III క్లాసు మరియు అపైన	రు 5 000/- (అయిదువేల రూపాయలు మాత్రం)	6 మాసములు	L.S.	12-2-75	13-2-75 నుండి 17-2-75 వరకు	అయిటం నెం. (1) కు (1) టెండరు షెడ్యూల్ ఖరీదు "882 Cash remittances and adjustments between offices rendering acounts the same A. G/A. O 2 Public works Remittances . III other Remittances to the credit of the Executive Engineer M. I. W divn. Nandyal వారి హెడ్ ఆఫ్ అక్కౌంటుకు రు 40/- (నలభై రూపాయలు మాత్రమే) లకు చలాను (2) '04' General Salestax' హెడ్ ఆఫ్ అక్కౌంటుకు రు 1-70 (ఒక రూపాయి డెబ్బదిపైసలుమాత్రం) లకు చలాను.
(2)	అనంతపురం జిల్లా గుత్తి తాలూకా వాలేరు (V) సమీపమున స్టాటాంక్ ఏర్పాటు (మిగిలిన పని)	—డిటో—	రు 4 500/- (నాలుగువేల అయిదువందల రూపాయలు మాత్రమే)	5 మాసములు	L.S.	—డిటో—	—డిటో—	అయిటం నెం. 2 కు టెండరు షెడ్యూలు ఖరీదు "882 Cash Remittances and adjustments between offices rendering aecount the same A. G/A O Public works Remittances III other Remittrnces to the credit of the Excutive Engineer P W. D Anantapur Division, Anantapur (2) '040 General Salestex హెడ్ ఆఫ్ అక్కౌంటికు రు 1-70 (రూపాయి డెబ్బదిపైసలు మాత్రము) లకు చలాను.

నోటు : 1) టెండరు షెడ్యూలు కొరకు పెట్టుకొనే ప్రతిదరఖాస్తులోనూ పైన పేర్కొన్న క్లాసులో కంట్రాక్టర్లు రిజిస్ట్రేషన్ అయినట్లు దాఖలాపత్రము జతపరచవలయును
2) షెడ్యూళ్ళు యీ ఆఫీసునుంచి స్వయంగాగాని లేదా వారి అనుమతి పొందిన ఏజెంట్లద్వారాగాని పొందవచ్చును.

(సం) పి. వి. కృష్ణారావు
సూపరింటెండింగ్ ఇంజనీరు, పి డబ్ల్యు. డి
అనంతపురం సర్కిలు, అనంతపురం

352 M dated 1-2-75

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు : పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు

టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించిన పనులకు సీల్డు టెండర్లు ఎగ్జిక్యూటివ్ వర్క్సు డిపార్టుమెంటులో 1, 2, 3 తరగతులలో జి. ఓ నెం. 1077 తే॥ 10-7-67 ప్రకారము రిజిస్టరు కాబడిన కంట్రాక్టర్లనుంచి మ్యాలము మరియు ప్రసిద్ధి చెందిన సంస్థలు (Reputed firms) నుండి సూపరింటెండింగు ఇంజనీరు ధవళేశ్వరం వారిచే వారి కార్యాలయమునందు ది. 28-2-75 తేదీ సాయంకాలము 3.00 గంటలవరకు తీసికొనబడి అదేరోజున 3.30 గంటలకు కంట్రాక్టర్ల లేక వారిచే నియమింపబడిన ఏజెంట్ల సమక్షమున తెరవబడును

వరుస నెం.	పని పేరు	కంట్రాక్టు పద్ధతి	ధరావతు సొమ్ము	టెండరు పత్రముల వెలువ అమ్మకపు ఎన్నుతోపాటు	టెండరు పత్రములు అమ్మకపు చేదీలు	టెండరు పత్రములకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేదీ	పనిపూర్తి చేయవలసిన కాలము
			రు.	రు పై.			
1.	నెంబరు 3 వ ఎస్కేపు మురుగు కాలువ 0.00 కి మి నుండి 3 40 కి.మీ వరకు ఇంప్రూవు మెంటు చేయుట (టీమదోలు)	యల్. యస్.	1600/-	13-60	22-2-75 to 24-2-75	19-2-75	3 మాసములు
2.	—డిటో— 3.40 కి మీ నుండి 6.00 కి. మీ వరకు ఇంప్రూవు మెంటు చేయుట	యల్. యస్	1540/-	11-60	—డిటో—	19-2-75	3 మాసములు

3. టెండరు పత్రములపై సుదహరించిన కాలములో కార్యాలయము పనిచేయు దినములందు, సూపరింటెండింగు ఇంజనీరు వారి కార్యాలయమునుండి పొందవచ్చును.

4. టెండరు పత్రములు కావలసినవాడు పైకమును గోదావరి స్పెషల్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఏలూరు వారి పేర గవర్నమెంటు ట్రెజరీలో "882 Cash Remittances' ఖాతాకు జమ కట్టించిగాని లేక గోదావరి హెడ్ వర్క్సు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు" ధవళేశ్వరం వారి ఆఫీసులో పగటి పూటములో సొమ్ము చెల్లించి, సదరు సొమ్ము బాపతు ట్రెజరీ చలానా గాని, గోదావరి హెడ్ వర్క్సు డివిజను రసీదు గాని టెండరు ఫారముల కొరకు సూపరింటెండింగు ఇంజనీరువారికి పంపించే దరఖాస్తుతో జతపరచవలెను. సదరు చెల్లించిన పైకము ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు.

5 టెండరు ఫారములు స్వయముగా కంట్రాక్టర్లుగాని, వారిచే నియమింపబడిన ఏజెంట్లుగాని తీసికొనవలయును అట్లు గాక పోనందు పొందగోరువారు ఆదనముగా రు 4/- పై ఖాతాకు జమకట్టి చలానా పంపవలయును టెండరు ఫారములు పోస్టులో అలస్యము అయినగాని లేక అందకపోయినగాని అందులకు ఈ దిగువ సంతకముదారు బాధ్యత వహించరు

6 టెండరు డిపార్టుమెంటువారిచే సవ్వలయి చేయబడిన టెండరు ఫారములలో మాత్రమే వారి పేరు వేసిన కవర్లలో పెట్టి మీద "టెండరు" అని వ్రాయవలను.

7. 6 వ క్లాజు షరతులకు లోబడని మరియు ప్రథమ ధరావత్తు సొమ్ము బాపతు రసీదులు జతపరచనట్టి టెండర్లు నిరాకరింపబడును

8 సూపరింటెండింగు ఇంజనీరు పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు ధవళేశ్వరం సర్కిలు వారికి ప్రత్యేకమైన టెండరు లేక అన్ని టెండర్లు నిరాకరించుటకు హక్కు కలదు.

(సం) ఎమ్ హనుమంతరెడ్డి,
సూపరింటెండింగు ఇంజనీరు, P.W.D.
ధవళేశ్వరం సర్కిలు, ధవళేశ్వరం.

168/Advt/75/5 2-75

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, ప్రజాపనుల విభాగము, రహదారు-భవనముల శాఖ

సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు - భవనముల శాఖవారి కార్యాలయము—కర్నూలు—2.

చిట్ టెండరు నోటీసు

ఈ దిగువ జతపరచిన పనులకు "లమ్సమ్" కంట్రాక్టు పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీరు, రహదార్లు - భవనముల శాఖ "బి" క్యాంపు కర్నూలు వారిచే నీలుపనిన టెండర్లు ఆంధ్రప్రదేశ్ ప్రజాపనుల శాఖలో, తదనుగుణమయిన తరగతులలో నమోదుచేయించుకొనబడిన కాంట్రాక్టర్లు మరియు పేరుపొందిన కంపెనీలవద్దనుండి, క్రింది 7వ కాలములో కనబరచిన కాంట్రాక్టర్ల నుండి 15-3-75వ తారీఖున సాయంత్రము 3-00 గంటల వరకు (హైదరాబాదు కాలమానము ప్రకారము) తీసుకొనబడును. అదేరోజున 3-30 గంటలకు సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచేగాని, వారి అనుమతి పొందిన వారిచేగాని తెరువబడును.

వరుస నెంబరు	పని పేరు	ప్రథమ ధరావత్తు సొమ్ము	ధరావత్తు సొమ్ము రసీదు నెంబరు మరియు తేదీ	టెండరు పత్రముల అమ్మకపు చేదీ	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు పత్రములకు దరఖాస్తులు స్వీకరించు ఆఖరు తేదీ
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)
(1)	కదిరి-హిందుపూరు రహదారి కి మీ. 50/0 నుండి 59/0 వరకు అత్యవసర మరమ్మత్తులు చేయుట	రు 5 250	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) అనంతపురము	రు పై 52-13	6 నెలలు	
(2)	—డిటో— కి. మీ 36/0 నుండి 45/0 వరకు —డిటో—	5,500	—డిటో—	52-13	6 నెలలు	
(3)	బెనారస్-కేవ్ కామరిన్ రహదారి కర్నూలు—బెంగుళూరు సెక్షను 441/8 కి మీ నుండి 418/0 కి. మీ వరకు బి.టి ఓవ్యాలిన్ కోట్ (సింగిల్ కోట్ రెమ్యావల్స్) వేయుట	4 000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) గుత్తి	52-13	9 నెలలు	
(4)	చిత్తూరు-కుప్పం రోడ్డు కి. మీ 293/4+102 మీ. నుండి కి మీ. 49/2 వరకు బి.టి. సింగ్ కోటు వేయుటకు ప్రత్యేక మరమత్తులు	4 000	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) సింగ్రాం	52-13	6 నెలలు	
(5)	నెల్లూరు-బళ్ళారి బాంబే రోడ్డు కి మీ 229/0 నుండి కి మీ. 234/0 వరకు ప్రత్యేక మరమత్తులు.	8 000/-	—డిటో—	52-13	6 నెలలు	
(6)	—డిటో— కి.మీ 222/0 నుండి కి.మీ. 229/0 వరకు.	8 000/-	—డిటో—	52-13	6 నెలలు	
(7)	పెద్దచికలపారు—గూడూరు ఎమ్మిగనూరు రోడ్డు కి మీ. 1 /2 నుంచి 25/2 వరకు ప్రత్యేక మరమ్మత్తులు చేయుటకు.	6,100/-	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) కర్నూలు	52-13	6 నెలలు	
(8)	—డిటో— కి.మీ. 25/2 నుంచి కి మీ. 30/0 వరకు.	7,500/-	—డిటో—	52-13	6 నెలలు	

1. పై టెండరు షెడ్యూల్సు కొరకు ఎంపవసున్న దరఖాస్తులను 5వ కాలములో ఉపహరించిన ఆయా పనులకు సంబంధించిన పైకము టెండరు షెడ్యూళ్ళకొరకుగాను, 6వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు '882 ప్రకా పనుల రిమిటెన్స్ III అదర్ రిమిటెన్స్' జమలో ఆంధ్రప్రదేశ్ ఎఫ్వుము ట్రెజరీలో జమకట్టి పద్దు చలాను వారి దరఖాస్తులతో తప్పక జతపరచవలయును 4వ కాలములో కనబరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పేరుమీద జమకట్టబడిన క్రాసు డిమాండు డ్రాఫ్టులు పోస్టుల ఆర్డర్లు కూడ టెండరు షెడ్యూల్ ఖరీదు నిమిత్తము అంగీకరింపబడును. కాల్ డిపాజిట్లుకాని మరి ఏ ఇతరమైన డిపాజిట్లు కాని అంగీకరింపబడవు. ఏ ఎర్రాటులనీ ను ఒకసారి చెల్లించిన టెండరు షెడ్యూళ్ళ పైకము వాపసు చేయబడదు

2 పైనుదహరించిన రీతిగా దరఖాస్తులు టెండరు షెడ్యూల్సుకొరకు గాను 1-3-75వ తారీఖున సాయంత్రము 5-00 గంటల వరకు స్వీకరింపబడును. పై తరువాత వచ్చిన దరఖాస్తులు గమనింపబడవు

3 అర్హతగల దరఖాస్తుదారులకు 1-3-75వ తారీఖు నుండి 10-3-75వ తారీఖు వరకు అమ్మకము చేయు కాలములో టెండరు షెడ్యూలు ఇవ్వబడును టెండరు షెడ్యూల్సు బోస్టులో ఎంపబడిన దరఖాస్తుదారులు తమ దరఖాస్తులో 25 సెం॥ మీ॥ × 40 సెం॥మీ॥ సైజు స్వంత చిరునామాతో తగినంత తపాలా బిళ్ళలు అంటించిన కవరును జతపరచవలయును. తపాలా ద్వారా ఎంపిన టెండరు షెడ్యూల్సు చేరకపోవుటకుగాని ఆలస్యముగా చేరినకాని సూపరింటెండింగ్ ఇంజనీరు బాధ్యులు కారు.

4. 3వ కాలములో కనబరచిన ప్రథమ ధరావత్తు సొమ్ము '843 సివిల్ డిపాజిట్సు-I రెవిన్యూ డిపాజిట్స్"కు ఆయా పనుల రెదురుగా 4వ కాలములో పైన ఉపహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరువారి ఖాతాకు జమకట్టవలయును. క్రాసు డిమాండు డ్రాఫ్టులు కూడా అంగీకరింపబడును. చెక్కులుగాని హుండీ ఇతర డ్రాఫ్టులుగాని అంగీకరింపబడవు. ప్రథమ ధరావత్తు మొత్తములో 2/3వ భాగము బ్యాంకు గ్యారంటీఇచ్చి మిగిలిన మొత్తమునకు, ఎలాను వగైరా జతపరచినను అంగీకరింపబడును.

5 అలస్యముగా కాని, ప్రథమ ధరావత్తు లేకుండాకాని పంపింపబడిన టెండర్లు నిరాకరింపబడును.

6 సూపరింటెండింగ్ ఇంజనీరు ప్రజాపనుల రహదార్లు—భవనముల శాఖ కర్నూలు వారు ఏ టెండరు అయినను అన్ని టెండర్లును ఏ కారణము సుదహరించకయే నిరాకరించుటకు స్వాధికారము కలిగియున్నారు.

(సం) పి. వెంకన్న
సూపరింటెండింగ్ ఇంజనీరు, (ఆర్ & బి)
కర్నూలు సర్కిలు, కర్నూలు-2.

168/Advt/75/5-2-75

ఆకాశవాణి

గురువారం, ఫిబ్రవరి 13

విజయవాడ

ఉ॥ 6-55 వాద్యబృందం. 7-15 సంస్కృతపరిచయం. 7-30 భక్తి సంగీతం. 8-20 వాగంటిపాలెం జి రాజా రత్నం నాగస్వరం. మ॥ 12-15 జయలక్ష్మి. 1-20 చిత్రతరంగిణి 1-30 గ్రామలక్ష్మి. సా॥ 6-20 చిత్రతరంగిణి. 6-30 జానపదగేయాలు. 7-00 రసమాధురి 7-15 పంటసీమలు ఎడవాటు 7-45 యువవాణి 8-15 ఉభయకుశలోపరి 8-30 చెణుకులు. 9-30 రసమంజరి.

హైదరాబాద్ — ఎ

ఉ॥ 6-55 ప్రాంతీయ వార్తాలేఖ. 7-00 జాతీయసమైక్యత. 7-15 సంస్కృతపరిచయం. 7-30 లలితసంగీతం 7-45 సంగీత సుధ. మ॥ 12-05 కొమరవోలు నాగమణి వీణ 1-10 చిత్రసీమ 1-30 గ్రామలక్ష్మి. సా॥ 5-30 కొమరవోలు నాగమణి. 6-55 మాటామంతి. 7-15 ఇల్లు-వాకిలి 7-45 చిత్రసీమ 8-00 తెలుగులో ప్రసంగం 8-15 క్రమశిక్షణ. 8-30 చెణుకులు. 8-35 పిల్లల పెరుగుదలపై కుటుంబ ప్రభావం. 8-45 జానపదగేయాలు. 9-30 రసమంజరి. 10-00 జాతీయరూపక కార్యక్రమం

మద్రాసు — ఎ

ఉ॥ 6-35 ఎన్ రమణి 7-00 తమిళ్ మలం 7-45 చిత్రగానం 9-15 చింతామణి. 11 40 మాధ్యమిక పాఠశాలలకు. 12-02 వీణ 1-00 చిత్రగానం 1-30 వీణ. 2 30 సంగీతం. సా॥ 6-55 పిల్లలకు వార్తలు. 7-00 చిత్రగానం 7-10 ప్రాంతీయ వార్తాలేఖ. 8-00 సంగీతం. 8-45 లలితసంగీతం 9-15 సంస్కృత కార్యక్రమం. 9-30 జాతీయరూపకం. 10-00 కుమార్ గంధర్వ 10-30 చిత్రగానం.

1975 మోడల్స్‌లో మీకు నచ్చే చీరలు, సూటింగులు, షర్టింగులలో వేలాది వెరైటీలు వచ్చాయ్! మీరు మెచ్చే సరసమైన ధరలకే లభిస్తాయ్!! PHONE 74476
* ప్రత్యేక ఆకర్షణలు *
*644 జపాన్ జార్జెటు చీర ---- రు. 65 బు. [తొలి+తులి]
*644 జపాన్ జార్జెటు చీర --- రు. 68 బు. [ఆర్మిలాక్ మోషి మోషి-36 ఆకర్షణీయమైన రంగులు]
శ్రీకృష్ణాషోరూమ్ స్టేట్ బ్యాంక్ ప్రక్కన విజయవాడ-1

రిటైల్ వస్త్రవ్యాపారులకు సుస్వాగతము!.....
మఫతలాల్ గ్రూప్ ఆఫ్ మిల్సు వారు మమ్మల్ని 'ఆధరైజ్డ్ సెమీ హోల్ సేల్ డీలర్స్' గా నియమించినారు! గాన, మీకు కావలసిన వస్త్రములను మావద్ద ఖరీదు చేసి మమ్మల్ని ప్రోత్సాహింప గోరుచున్నాము!
మీ ఆగమనాభిలాషులు.....
వేదశ్రీ టెక్ స్టయిల్స్ 103, వస్త్రలత విజయవాడ PHONE 73798 (OFF) 7594 (RES)

విధివిలాసం! ఆనాడు వైకుంఠ, ఆ వరములే అడగకుంటే ఇంత రామాయణం జరిగి వుండేదికాదు! అసూయాపరులు అనే నింద ఆమె భరించింది! అసురసంహారమన్నకీర్తి నొందక్కించింది!
తప్పక చూడండి!
శ్రీలక్ష్మీనారాయణ ఫిలింస్
శ్రీ రామాంజనేయ యుద్ధం

హైద్రాబాద్ నోబుల్ లో
42 వ వారం
తప్పక చూడండి!
కృష్ణ సమర్పణలో పద్మాలయా పిక్చర్స్
అల్లూరి సీతారామరాజు

అక్కినేని నాగేశ్వరరావు నటించిన
ఫిబ్రవరి 15 న విడుదల!
రవీంద్ర ఆర్ట్ పిక్చర్సు
భరతకన్యలు

వెటగున ఉన్నంతవరకే నీ నీడ తోడుగా వుంటుంది. చీకటిలో నువు సాగితే అది నీకు దూరమౌతుంది. ఈ పరమార్థం తెలిసిననాడే బ్రతుకు సార్థకమౌతుంది.
ఫిబ్రవరి 14 విడుదల!
ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
చదువు-సంస్కారం
కథ, మాటలు, పాటలు, స్క్రీన్ ప్లే, దర్శకత్వం రాజశ్రీ
నిర్మాత కె. రాఘవ
నటీనటులు: ఎన్.టి.ఆర్., శోభన్‌బాబు, జయప్రద, జయసుధ, రావుగోపాలరావు, నూతన్‌ప్రసాద్
TARAKARAMA

మీకు అదృష్టం వరించేందుకు
NEW YEAR BELLS ARE RINGING GOOD FORTUNE FOR YOU
నూతన సంవత్సర జే గంటలు మ్రోగుతున్నాయి
హర్యానా స్టేట్ లాటరీస్ సమర్పిస్తున్నది
12 500 బహుమతులలో
రు. 10 లక్షలు
63 వ బంపర్ డ్రా
10-3-75
మినీ డ్రాలు కూడ
21-జనవరి అండ్ ఫిబ్రవరి 5 & 20, 1975
1 వ బహుమతి (1) రు. 15,000 నగదు లేక హర్యానా హౌసింగ్ బోర్డుయొక్క ఇ డబ్ల్యు ఎస్ స్కీము క్రింద అంబాలా/యమునానగర్/కర్నాల్/పానిపట్/సోనేపట్/ఫరీదాబాద్‌లో ఒక ఇల్లు (అన్ని సిరీస్‌లకు కామన్)
2వ బహుమతి (5) రు 1,000 ఒక్కొక్కటి (ప్రతిసీరీస్‌నుంచి)
3వ బహుమతి (5) రు. 500 ఒక్కొక్కటి ఒక బహుమతి
4వ బహుమతి (50) రు 100 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లకు అన్వయించు 10 నెంబర్లు డ్రా తీయబడును)
5వ బహుమతి (100) రు. 50 ఒక్కొక్కటి (అన్ని సీరీస్‌లకు అన్వయించు 20 నెంబర్లు డ్రా తీయబడును)
మొదటి బహుమతి (1) రు 2,50,000 నగదు లేక రు 2 00 000 రొక్కం ఆప్షన్ హర్యానా హౌసింగ్ బోర్డుయొక్క యం ఐ జి స్కీముక్రింద అంబాలా/యమునానగర్/కర్నాల్/పానిపట్/సోనేపట్/ఫరీదాబాద్‌లో ఇల్లు (అన్ని సిరీస్‌లకు కామన్)
కన్సోలేషన్ బహుమతులు (4): రు 1 000 ఒక్కొక్కటి (ఇతర నాలుగు సీరీస్‌లలో 1వ బహుమతి మొదటిదొక్క అదేనెంబరుకలిగిన టిక్కెట్లు)
రెండవ బహుమతి (1) రు. 33,000 నగదుగా లేక ఒక అంబాసిడర్ కారు లేక హర్యానా హౌసింగ్‌బోర్డుయొక్క యల్ ఐ జి.స్కీము క్రింద అంబాలా/యమునానగర్/కర్నాల్/పానిపట్/సోనేపట్/ఫరీదాబాద్‌లో ఒకఇల్లు (అన్ని సీరీస్‌లకు కామన్)
కన్సోలేషన్ బహుమతులు (4): రు. 500 ఒక్కొక్కటి (ఇతర నాలుగు సీరీస్‌లలో ఒకబహుమతి యొక్క అదే నెంబరు కలిగిన టిక్కెట్లు)
మూడవ బహుమతి (2) రు. 5 000 ఒక్కొక్కటి నగదుగా లేక రాజదూత్ మోటార్ సైకిలు (అన్ని సీరీస్‌లకు కామన్)
4 వ బహుమతి (5) రు 1000 ఒక్కొక్కటి (ప్రతి సీరీస్ నుంచి ఒక బహుమతి)
5 వ బహుమతి : (12000) రు. 50 ఒక్కొక్కటి (ప్రతి సీరీస్‌కోసు 1000 టిక్కెట్లయొక్క మొదటి బ్లాకు నుండి 3 అంకెలుగల నాలుగు నంబర్లు మాత్రమే డ్రా తీయబడును ఆయా సీరీస్ ప్రతి దానిలో ను అలాంటి బహుమతులుగా ఎర్పరచబడును)
ఇప్పటివరకు పంపబడిన మొత్తం సొమ్ము రు 3 కోట్లు. ఇప్పటివరకు బహుమతులుతీసుకొన్న వ్యక్తుల సంఖ్య 110384 | హెడ్. కె బైన్ ఐ ఎస్ డైరెక్టర్

ఫాస్వెల్
కీటకనాశని, సస్యసంరక్షకం, రైతులకు సౌభాగ్యం
PHOSVEL 34EC
ఉల్లికోడు, తెల్లకంకి, సుడి తెగులు, పచ్చ పురుగు మరియు అగ్గి తెగులును అదుపు చేయుటకు బూజునాశక చర్యగల వినూత్నమైన క్రిమినాశని.
వెట్ ఫ్రూ ఫాస్వెల్ పైరు పచ్చదనాన్ని అధికం చేసి, ఎక్కువ పంట దిగుబడుల నిస్తుంది
ఇతర వెట్ ఫ్రూ పదార్థాలలో మలాథియాన్, క్లోపాస్, పోరేట్, ఎండ్రిన్, డిడిటి, పెనిట్రథియాన్, డాయ్ మెథోయేట్, కార్బారిల్, ఎండోసల్ఫాన్ పార్మూలేషన్లు మెర్క్యురీ కాంపౌండ్లు వగైరా గలవు- పెస్టిసైడ్స్ ఇండియా, పో. బాక్స్ నం 20, ఉదయపూర్ (రాజస్థాన్)కు వివరాలకు వ్రాయండి.
వే వేజఫ్రూ
ఉత్పత్తి చేయువారు: పెస్టిసైడ్స్ ఇండియా ఉదయపూర్.
బ్రాంచీలు: ఆగ్రా, న్యూ ఢిల్లీ, అహమ్మదాబాదు, శ్రీగంగానగర్.
ఆంధ్రప్రదేశ్‌లో సోల్ డిస్ట్రిబ్యూటర్లు: మెసర్స్ ఆకి కృష్ణయ్య & కో. (క్రొత్త కంపనీ)
కందులవారి స్ట్రీట్, విజయవాడ-520 001 గ్రామ్లు: "వెల్‌కం" ఫోన్లు: 61432—73703
Advt.-13 Tel(R)

Printed and Published by K. L. N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-10.
Editor . Narla Venkateswara Rao.